చందా వివరములు
ఆంధ్ర దిన పత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు	అ	పై
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా .	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

FOR ALL KINDS OF LETTERS!
THE LIFCO'S
LITTLE BOOK OF LETTERS
734 Topics & 208 Pages.
Price: Re 1-14, By Post Rs. 2-11.
THE LITTLE FLOWER CO MADRAS 17 OF M DAMODARAM & CO, APPAH BLDGS, MADRAS 1 OF HIGGINBOTHAMS LTD MADRAS 2 OF THEIR RY STALLS OF H O & BRANCHES OF VENKATRAMA & CO

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 212 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 5-11-1956 Reg. No.M. 1118 4 పేజీలు 1 అణా

రెండు రంగాల్లో పరదేశాలనుదోచుకు తినమరిగినవారి యుద్ధం

బ్రిటిష్ సమాచార కార్యాలయం దగ్ధం

ఈజిప్టుపై చర్యపట్ల నిరసన

డక్కా, నవంబరు 3 ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సులు అన్యాయంగా గురా క్రమణకు దిగిన కారణంగా డక్కా విద్యార్థులు ఇక్కడి బ్రిటిష్ సమాచార కార్యాలయాన్ని తగులబెట్టారు. ఫ్రెంచి రాయబార కార్యాలయం పై కల ఫ్రాన్సు జండాను, అధికార చిహ్నాన్ని తొలగించారు. ఈ భవనంపై రాళ్లు విసిరినందువల్ల కిటికీ తలుపులు బద్దలయ్యాయి. లోపల ఉన్న కర్రపుముక్కలు పూర్తిగా కాలిపోయింది.

తూర్పు పాకిస్తాన్ సచివాలయం ఎదుట బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ ఈడెన్, ఫ్రెంచి ప్రధాని శ్రీ గైమోలేల ప్రతిమలను విద్యార్థులు తగులబెట్టారు. తక్షణమే యుద్ధ విరమణ చేయాలని సమితి చేసిన తీర్మానాన్ని ఫ్రాన్సు ఆమోదించాలనీ, ఈజిప్టు పై పోరాటానికి దిగడం అన్యాయమనీ ఫ్రెంచి రాయబార భవన గోడలపై కాగితాలు అంటించారు.

ఫ్రెంచి రాయబార భవనం నుండి ఒక మైలు దూరంలో ఉన్న బ్రిటిష్ హైకమీషనరు కార్యాలయ భవనం బద్దలు వెళ్ళారు.

ఈ భవనంలోనికి ప్రవేశించాలని విద్యార్థులు ప్రయత్నించారు. కాని కుపాకులతో కాపలా ఉన్న పోలీసులు వీరిని అడ్డగించారు. లోపలికి ఎలాగైనా ప్రవేశించాలని విద్యార్థులు ప్రయత్నించారు. ఇందువల్ల పోలీసులతో జరిగిన ఘర్షణలో ఇరవై మంది ప్రదర్శకులు గాయపడ్డారు. వీరిలో విషమస్థితి ప్రమాదంగా ఉంది. ప్రదర్శకులను చెదర గొట్టడానికి పోలీసులు అశ్రు వాయువులను ప్రయోగించారు. గాలిలోనికి కాల్పులు జరిపారు. ఇక్కడి పరిస్థితి ఇలా ఉండగా దీని ప్రక్కనే ఉన్న బ్రిటిష్ సమాచార కార్యాలయాన్ని చుట్టుముట్టి నిప్పు ముట్టించారు. గ్రంథాలయము, సినిమా ప్రదర్శనకొరకు తగులబడ్డాయి. అగ్నిమాపకదళం వచ్చి మంటలను ఆర్పింది. ప్రదర్శనలు జరిగిన ప్రాంతంలో ఆయుధాలతో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

అనంతరం విద్యార్థులు ఒక పథకం జరిపి కౌలుస్వెల్లు, బాగ్దాద్, అగ్నేయాసియా రక్షణ పడిబండికలహండ పాకిస్తాన్ వైదొలగాలని తీర్మానించారు ఈజిప్టుకు ఒక స్వచ్ఛంద వైద్య దళాన్ని పంపడానికికూడా వీరు అంగీకరించారు. బ్రిటిష్ సమాచార కార్యాలయాన్ని తగులబెట్టేందుకు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం పథకం రచించి యేసేసిందని వీరు ఆరోపించారు. ఈ సందర్భంలో ఆ పథకమంతటి ఆరోపణ చేశారనీ, పోలీసులు పరిశోధన చేస్తున్నారనీ కూడా ప్రభుత్వం ప్రకటించింది.

పెషావర్ నగరంలో యీ రోజు పూర్తిగా హర్తాళ్ చేశారు. బ్రిటిష్

(3వ పేజీ 3 కాలం చూడుడు)

సమితి తీర్మానానికి బ్రిటిష్ తిరస్కారం

విదేశాంగమంత్రి రాజీనామా

సూయజ్‌ను ఆక్రమించుకోనిదే ఈడెన్‌కు కసితీరదట

లండన్, నవంబరు 3: ముందుగా మూడు షరతులకు అంగీకరిస్తేగాని ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని అంగీకరించేది లేదని బ్రిటిష్ ప్రధాని శ్రీ ఈడెన్ ఇవాళ పార్లమెంటులో ప్రకటించారు.

ఈజిప్టుపై చర్యలను ఆపేదిలేదనీ కొనసాగిస్తున్నారనీ ఫ్రాన్సు ప్రకటించింది.

బ్రిటిష్ ప్రభుత్వ యుద్ధచర్యలపట్ల ఆక్షేపణ తెలుపుతూ, బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి శ్రీ ఆంతోనీ నటింగ్ రాజీనామా ఇచ్చారు.

ఇజ్రేల్ ఈజిప్టు యుద్ధంలో బ్రిటను జోక్యం చేసుకోకూడదని శ్రీ నటింగ్ వాదించి విఫలులైనారు

1954 లో ఈజిప్టుతో రాయబారాలు నడిపి బ్రిటన్ ఈజిప్టు ఒడంబడికను కుదిర్చినది వీరే.

ఈడెన్ "పట్టుతులు"

ఈజిప్టుపై సైనిక చర్యలను విలపడానికి బ్రిటిష్ ప్రధాని శ్రీ ఈడెన్ మూడు షరతులు ప్రకటించారు.

అవి 1. శాంతి సంరక్షణకు ఐక్యరాజ్యసమితి స్వయంగా బలాలను పంపడానికి ఈజిప్టు, ఇజ్రేల్ సమ్మతించాలి

2. అరబ్, ఇజ్రేల్ రాజ్యాలమధ్య శాంతిసంధి కుదిరే వరకూ, సూయజ్ కాలువపై యాజమాన్యానికి "తృప్తికరమైన" ఒప్పందం కుదిరే వరకూ తమ దళాలబలాన్ని సూయజ్ వద్ద ఉంచడానికి సమితి ఒప్పుకోవాలి పైరెండు ఒప్పందాలకూ సమితి హామీఇవ్వాలి.

3. ఈలోగా, అంటే సమితి దళాల బలాన్ని నిర్మించేవరకూ, వెంటనే ఈజిప్టులో ఇజ్రేల్ ఈజిప్టు సైన్యాలకు మధ్యగా బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలను చేరనివ్వాలి.

ఈఅంశాలపై ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ లు ఆమోదిస్తాయని శ్రీ ఈడెన్ చెప్పారు.

అసలు షరతులు

శ్రీ ఈడెన్ తమ ప్రసంగంలో అసలు షరతుల్ని కూడా తెలియచెప్పారు. అవి

ఐక్యరాజ్యసమితి రక్షణ బలాలలో బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలను కూడా చేర్చుకోవాలి. సూయజ్ కాలువపై యాజమాన్యం సమస్యను శాంతియుతమైన పద్ధతుల్లో పరిష్కరించాలి. ఈజిప్టు తమ సైన్యాలను సూయజ్‌ను ఆక్రమించుకోనివ్వాలి.

ఆంటే తమ దురాక్రమణకు పాల్పడనివ్వాలని శ్రీ ఈడెన్ చెప్పారన్న మాట ఆరబ్, ఇజ్రేల్ రాజ్యాలమధ్య తగవులుకూడా పరిష్కారమైతే కాని తమ దళాలు విరమించరనీ, ఇంకలోగా సూయజ్‌ను ఆక్రమించుకోవాలనీ శ్రీ ఈడెన్ షరతు

దొపిడిలో దొంగకి సహాయం చేస్తున్నారు

సమితి తీర్మానం ఆమోదించడానికి షరతులు విధించే అధికారం ఈడెన్ ప్రభుత్వానికి లేదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గైట్ స్కెల్ అన్నారు.

పైగా సూయజ్ కాలువపై యాజమాన్యం సమస్యని ప్రస్తుత సమస్యతో ఎందుకు ముడిపెట్టాలి అని అడిగారు

ఈడెన్ జవాబుని సమితి చర్చించేలోగానైనా ఈజిప్టు పై బాంబుప్రయోగం మానవని శ్రీకరక్షణ మంత్రి శ్రీ షిన్వెల్ ప్రశ్నకు జవాబిచ్చారు.

బ్రిటన్ చర్య దొపిడిలో దొంగకి సహాయం చేసినట్లుంది అని శ్రీ గైట్ స్కెల్ అన్నారు.

"మాదు దొంగలు, దోపిడి దొంగలు" అని కార్మికసభ్యులు అరిచారు.

"మేం దొంగలుకాము" అని శ్రీ ఈడెన్ జవాబిచ్చారు.

కాపర్ మంచివాడనీ, తప్పంతా ఇజ్రేల్‌దే అని చెప్పడానికి వీల్లేదన్నారు.

ఈ ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం, కొత్త ప్రధాని వస్తే కాని, ఇప్పుడు ఇరుక్కున్న చిక్కులో నుండి బ్రిటన్ బైటపడదని శ్రీ గైట్ స్కెల్ అన్నారు.

వెంటనే సైనిక చర్యలు నిలపాలన్నారు.

నిలపరని శ్రీ ఈడెన్ నిష్కర్షగా జవాబిచ్చారు.

ఇజ్రేల్ పక్షాన బ్రిటన్ యుద్ధం చెయ్యవచ్చు

సిరియా జోర్డాన్ సైన్యాలు కగులుతున్నాయని గుర్తుతెస్తూ, ఆ సైన్యాలు ఇజ్రేల్‌పై దాడిచేస్తే ప్రభుత్వం ఏంచేస్తుందని కొందరడిగారు

బ్రిటన్ జోక్యంచేసుకుంటే కాని పశ్చిమాసియాలో పెద్దయుద్ధం సంభవించకుండా నివారించడం అసాధ్యం అని మంత్రి శ్రీలాయిడ్ చెప్పారు.

ఇజ్రేల్ సైన్యం సూయజ్ సమీపిస్తే ఇటు ఇజ్రేల్ సైన్యంతో సూటు సయిద్ రేవువద్ద ఈజిప్టు సైన్యంతో సూటూ బ్రిటన్ పోరాడుతుందా అని ఒక రడిగారు

ఇజ్రేల్ ఈజిప్టు సైన్యాలు యుద్ధం చెయ్యకుండా విడదీయ్యడమే తమ కర్తవ్యం అని శ్రీ లాయిడ్ అన్నారు.

సమితి తీర్మానాన్ని ఈజిప్టు ఆమోదించిన తరవాతే బ్రిటన్ ఫ్రాన్సుల జోక్యం అవసరం కాదా అని శ్రీ

(3 వ పేజీ 1 కాలం చూడుడు)

హంగరీ రాజధానిపై సోవియట్ రష్యాదాడి

మంత్రిమండలిని మాస్కో దళాలు నిర్బంధించినట్లువార్త

వియన్నా, నవంబర్ 4: హంగరీ రాజధాని అయిన బుడాపెస్టు నగరంపై రష్యా సైన్యాలు తీవ్రంగా దాడి చేస్తున్నాయనీ, హంగరీ సైన్యాలు వీరితో తలపడి పోరాటం సాగిస్తున్నారనీ, హంగరీ ప్రధాని శ్రీ ఇమ్రీ నాగీ బుడాపెస్టు రేడియోలో చెప్పారు.

శ్రీ నాగీ అరెస్టయారనీ, హంగరీ అంతటా యుద్ధం ప్రజ్వలించిందనీ యీ మధ్యాహ్నం ఆస్ట్రియా వార్తాసంస్థ ప్రకటించింది.

ఇవాళ బుడాపెస్ట్ రేడియో ప్రసంగంలో శ్రీ నాగీ ఇలా అన్నారు:

"హంగరీ ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని కూలద్రోసే సంకల్పంతో రష్యా సైన్యాలు యీ ఉదయమునుంచీ రాజధాని నగరంపై దాడి ఆరంభించాయి.

"మా సైన్యాలు సోవియట్ దళాలతో యుద్ధం చేస్తున్నాయి.

"హంగరీ సైన్యం పక్షమ్దుండీగా నిలచి పోరాటం సాగిస్తున్నది

"హంగరీ ప్రజలకు, యావత్ప్రపంచానికి యిదే నా సందేశం"

నగరంలో మరతుపాకుల ప్రతిధ్వనులు

బుడాపెస్ట్, నవంబరు 4 సోవియట్ సైన్యాలు ప్రయోగిస్తున్న మరతుపాకులతో ఉదయమునుంచీ నగరం మారుమ్రోగుతున్నది

నగరం పొలిమేరలలో యుద్ధం ప్రజ్వలించగానే, హంగరీ టాంకులు శీఘ్రంగా రక్షణ స్థానాలకు బయలుదేరి వెళ్ళాయి.

ఉదయం 10 గంటలమ్యోద పరిక్ (భారతి కాలమానం) పోరాటం నగర మధ్యభాగానికి సమీపిస్తూ దవలు కమనించాయి అయినప్పటికీ నగరంలో సోవియట్ సైన్యాలు యింతవరకు కాలుపెట్టలేదని మాత్రం తెలుస్తున్నది

హంగరీ టాంకులు, సైన్యాలు, డాన్యూబ్ నదికట్ట పొడుగునా, వంతెనమీదా నిలచి నగరరక్షణకు ఆయత్తం అయినాయి

మరతుపాకుల మోతలకు నగరం చుట్టూ ఉన్న కొండలు ప్రతిధ్వనించి చెవులు గింగురు మంటున్నాయి

రాయబారానికి వచ్చిన హంగరీవారి అరెస్టు

సోవియట్ సైన్యాల ఉపసంహరణ విషయమై, రష్యావారితో రాయబారాలు సాగిస్తున్న యిద్దరు హంగరీ సైనిక ప్రతినిధులను, రష్యాలో బందీలుగా పట్టుకున్నది.

వీరు మేజర్ జనరల్ ఇస్త్వాన్ కోవాక్, రక్షణ మంత్రి మేజర్ జనరల్ పాల్ మాలేటర్

హంగరీ మంత్రుల అరెస్టు

సోవియట్ సైన్యాలు బుడాపెస్టులోని పార్టీ సెంటు భవనాన్ని ఆక్రమించి, ప్రధాని నాగీ, రక్షణమంత్రులను అరెస్టు చేశాయని ఆస్ట్రియా వార్తాసంస్థ ప్రకటించింది.

అమెరికా కార్యాలయంలో మిడ్జెరట్ శరణాగతి

న్యూయార్క్, నవంబరు 4 హంగరీలో తిరిగి మతాధికారిగా నియమింపబడిన కార్డినల్ జోసెఫ్ మిడ్జెంట్, బుడాపెస్టులోని అమెరికా కార్యాలయంలో శరణాగతి పొందారు.

భద్రతామండలి సమావేశం

సమితికార్యాలయం, నవంబర్ 4 హంగరీ ప్రతినిధులనుదర్శించేనిమిత్తం భద్రతామండలి యీ మధ్యాహ్నం 1-30 గంటలకు (భారతకాలమానం) సమావేశాన్ని ప్రారంభించింది.

బుడాపెస్టుపై జరుగుతున్న సోవియట్ దండయాత్రను మండలి చర్చిస్తుంది.

ఆంధ్ర మంత్రుల శాఖల పంపకం

హైదరాబాదు, నవంబరు 4, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనా నిర్వహణ అంతరంగికశాఖ, ప్రణాళికలు, రవాణా శాఖలు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పర్యవేక్షణలో ఉంటాయి అంతరంగిక శాఖలో గృహనిర్మాణ, ఎన్నికలు, భారతప్రభుత్వ ఉద్యోగులూ, ఎమర్జెన్సీ, శాంతిభద్రతలు, రాజకీయాలూ, శాసనసభల విభాగం ఉంటాయి

మిగతా శాఖలను ఈవిధంగా ఆయా మంత్రులకు కేటాయించారు

శ్రీ కళా వెంకటరావు: ఆర్థిక వాణిజ్యపన్నులు, భూసంస్కరణలు

శ్రీ కె. వి. రంగారెడ్డి. భూమ్యాయ శాఖ.

శ్రీ బల్లూరి బసవరాజు: పరిశ్రమలు, వాణిజ్యం, కార్మికశాఖలు

శ్రీ పి. తిమ్మారెడ్డి న్యాయపాయం, మత్స్యసంపద, అడవులు, పశుసంవర్ధన శాఖలు.

శ్రీ గంధి వెంకటరెడ్డి న్యాయశాఖ, న్యాయస్థానాలూ జైళ్లు.

శ్రీ కె. వి. నరసింగరావు నీటిపారుదలసౌకర్యాలు, విద్యుచ్ఛక్తి

శ్రీ కొను బ్రహ్మానందరెడ్డి స్థానిక పరిపాలనాశాఖ.

శ్రీ ఎస్. వి. ఎస్. కట్టా శిక్షా రావు విద్య

శ్రీ డి. పంతులయ్య: సహకారం, దేవాదాయధర్మాదాయశాఖ, పాంథిక సంక్షేమశాఖలు.

శ్రీ మందులు నరసింగరావు భవనాలు, రహదార్లు, అర్థాకరీశాఖలు

శ్రీ మెహిదీనవాజ్ ప్రజారోగ్యశాఖ

పరిపాలనా నిర్వహణ వ్యవహారాలలో ఇంకా కొంతకాలం ఉర్దూభాష ఉంటుందనీ, అందుకు అనుగుణంగా ఆ భాష తెలిసిన ఒక పనోయోగ్యోగిని ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రి అన్నారు,

మహబూబ్‌నగర్, నరబ్‌నగర్, బుర్కపురా, అమీర్ పేటలలో వసతి సౌకర్యాలను ముఖ్యమంత్రి మరీ కాదు ఇంకా బాగా విద్యుచ్ఛక్తి నీటివసతి అయ్యే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

త్వరలో కొలంబో రాజ్యాల సమావేశం

బ్రిటిష్ ఫ్రాన్సుల దుశ్చర్యలను చర్చించే సంకల్పం

న్యూఢిల్లీ, నవంబరు 3: ఈజిప్టుమీద ఇంగ్లండు, ఫ్రాన్సులు చేస్తున్న దురాక్రమణ తతంగాన్ని చర్చించడానికి కొలంబో రాజ్యాలు ఢిల్లీలో సమావేశం కానున్నాయి.

ఇలాటి సమావేశం జరగాలని ఇండోనీషియా ప్రధానమంత్రి చేసిన సూచనను భారత ప్రధానమంత్రి ఆమోదించారు.

తాను ప్రస్తుతం ఢిల్లీ నుంచి కదలగల అవకాశంలేదు గనుక, ఈ సభ ఇక్కడ జరగడమే కొనసాగుతుందని కూడా శ్రీ నెహ్రూ ఇండోనీషియా ప్రధానికి తెలియచేశారు. ఈ విషయాన్ని శ్రీ నెహ్రూ తిక్కనకొలంబో రాజ్యాల ప్రధానులకు కూడా వ్రాశారు

ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశం జరగాలంటే యుండగా ఈ రాజ్యాల సమావేశం జరగవలసి వుంది గనుక, ఇండోనీషియా ప్రధాని ఈ సమావేశం జరగాలని కోరినట్లు ఆ దేశం విదేశాంగ శాఖ ప్రకటన చేసింది.

కామన్వెల్త్ నుంచి తప్పుకోవాలి

రాజాజీ బాసం

మద్రాసు, నవంబరు 4 ఐక్యరాజ్యసమితి బ్రిటన్ ధిక్కరించి నందువల్ల, భారత దేశం ఇంక కామన్వెల్తు నుంచి విడిపోవాలని శ్రీ సి. రాజగోపాలాచారి సూచించారు.

వేములవాడలో ప్రేలుడు; 4 గురికి గాయాలు

కాకినాడ, నవంబర్ 3 తూర్పు గోదావరి జిల్లాలోని వేములవాడ గ్రామములో దీపావళి సామాన్లు ప్రేలడంవల్ల 4 గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి వారిని కాకినాడ ఆస్పత్రిలో చేర్పించారు.

రేపల్లె తాలూకాలో వరిపంటకు నష్టం

రేపల్లె, నవంబరు 3: ఈ తాలూకాలో తుపానువల్ల వరిపంట విపరీతంగా నష్టపడింది. చేతికందినపంట పూర్తి పోయినందుకు రైతులు చాలా ఆందోళన పడుతున్నారు.

సూయజ్ రేవుపట్ల దిగడానికి పాశ్చాత్యుల విఫలయత్నం

అరబ్ పెట్రోల్ పంపుల విధ్వంసం: ఇరాక్ సైన్యం జోర్డాన్ ప్రవేశం

బెరూట్, నవంబరు 4: సూయజ్ రేవుపై బ్రిటిషు ఫ్రెంచి నౌకాబలాలు ఫిరంగులు పేల్చి, చిన్న పడవల్లో సైన్యాలను దింపడానికి ప్రయత్నించాయని, కాని ఈజిప్టియన్ రేవు ఫిరంగుల ధాటికి అగలేక తిరోముఖమైనాయనీ ఈజిప్టు సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఇక ఆగాలి

సమితిలో భారత తీర్మానామోదం

న్యూయార్క్, నవంబరు 4: ఈజిప్టులో బ్రిటన్, ఫ్రాన్సుల దురాక్రమణను ఆపి, యుద్ధ విరమణకు అందరూ పూనుకోవాలని నిన్న సమితి ఆమోదించిన తీర్మానాన్ని పురస్కరించుకొని, ఆఫ్రికా, ఆసియా రాజ్యాలతో కలిసి భారతదేశం నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా 59-12 ఓట్లతో సమితి ఆమోదించింది

ఈ తీర్మానాన్ని అనుసరించి సమితి కార్యదర్శి యుద్ధంలో పాల్గొంటున్న దేశాలతో మాట్లాడి యుద్ధ విరమణకు తన ఏర్పాట్లు చేస్తూ, సైన్యాల కదలికలను ఆరికట్టించాలి. యుద్ధప్రాంతంలోకి ఆయుధాలు రాకుండా చెయ్యాలి. తీర్మానాన్ని ఆమోదించిన 12 గంటలలో ఈ వ్యవహారం ఎట్లా తేలిందీ సమితికి నివేదించాలి. ఆ నివేదిక అందగానే సమితి సమావేశం తిరిగి జరగాలని కూడా ఇందులో ఈ ఆసియా ఆఫ్రికా రాజ్యాలు కోరాయి.

ఈ తీర్మానానికి ప్రతికూలంగా ఆస్ట్రేలియా, ఫ్రాన్సు, బ్రిటన్, ఇజ్రాయిల్, న్యూజీలాండులు ఓటు చేశాయి. బెల్జియం, డెన్మార్క్, డోమినికన్ రిపబ్లిక్, ఫిన్‌లాండు, ఐస్‌లాండు, లాటస్, లక్సంబర్గ్, నెదర్‌లాండ్సు, నార్వే, పోర్చుగల్, స్వీడన్, పశ్చిమ ఆఫ్రికాలు తటస్థంగా వుండిపోయాయి

కెనడా తీర్మానం కూడా

న్యూయార్క్, నవంబరు 4 సమితి ప్రత్యేక సమావేశంలో కెనడా తూర్పుఆసియాలో పరిస్థితిని అదుపు చేయడానికి అంతర్జాతీయ సైన్యం" కావాలని ప్రతిపాదించిన తీర్మానం 57-0 ఓటుతో నెగిండి

అమెరికా తీర్మానాలమీద ఓటు

కెనడా తన తీర్మానంలో 48 గంటలలోగా ఇటువంటి ఏర్పాటు చేయుకల పథకాన్ని తయారు చేయుకలసిందిగా సమితి కార్యదర్శిని కోరింది. ఈ సైన్యం ఈజిప్టులో యుద్ధం ఆపడలను, ఆ అనంతరం పరిస్థితి పర్యవేక్షించాలని కెనడా కోరింది

కెనడా తీర్మానాన్ని ఓటుకు పెట్టినప్పుడు బ్రిటన్, రష్యా, దక్షిణ ఆఫ్రికా, యుగోస్లావియా, రుమేనియా, పోర్చుగల్, పోలండు, న్యూజీలాండు, లావోస్, ఇజ్రాయిల్ హంగరీ, ఫ్రాన్సు, ఈజిప్టు, జెకోస్లావేకియా, బైలారస్యా, బల్గేరియా, ఆస్ట్రియా, అల్బేనియాలు తటస్థంగా వున్నాయి

ఇరాక్ సైన్యం నిన్న జోర్డాన్ ప్రవేశించింది. జోర్డాన్ రక్షణకోసం ఆ ప్రభుత్వం కోరినమీదట ఇరాక్ తన సైన్యాన్ని పంపి, జోర్డాన్ సైనికాధిపత్యంలో పెట్టింది.

సిరియాలోని ఇరాక్ పెట్రోలియం కంపెనీకి చెందిన పెట్రోల్ పంపింగ్ కర్మాగారాలను ఎవరో ధ్వంసంచేసినట్లు ఆ కంపెనీ అధికారులు తెలుపుతున్నారు.

ఇందువల్ల సిరియా గుండా మధ్యధరాతీరానికి గొట్టాలద్వారా పెట్రోల్ పంపే ఏర్పాట్లను అధికారులు నిలిపివేశారు.

ఈ గొట్టాలు పొడి ఆలేపియాలోని పర్షియా సింధుశాఖ తీరంనుండి పొడి ఆలేపియా, జోర్డాన్, సిరియా, లెబనాన్‌లమీదుగా మధ్యధరాతీర నౌకాశ్రయాలకు పెట్రోల్‌ను ప్రవహింపచేస్తాయి.

సూయజ్ వద్ద పాశ్చాత్యనౌకలమునుపు

సూయజ్ రేవుపట్టు తేరిన బ్రిటిష్ ఫ్రెంచి నౌకాబలాలు రేవుపై ఫిరంగులు కాల్చాయి. తరువాత కొన్ని సైనికవాహక నౌకలు సైనికులను రేవులో దింపడానికి రేవును సమీపించడానికి ప్రయత్నించాయి

కాని ఈజిప్షియన్ రేవు ఫిరంగులూ, టార్పెడో నౌకలూ పాశ్చాత్య నౌకాబలాల నెదిరించి ఒక బ్రిటిషు డిస్ట్రాయర్ నౌకను, మరొక యుద్ధనౌకను, ఒక సైనిక వాహక నౌకను ముంచివేశాయి.

సైనికులను రేవులో దింపడానికి పాశ్చాత్యులు పంపిన మూడు చిన్న బోట్లను ఈజిప్షియన్ టార్పెడోబోట్లు తరిమివేశాయి పటుకున్నాయి

బ్రిటిషు, ఫ్రెంచి నౌకాబలాలకు చెందిన విమానాలు సూయజ్ రేవుపై దాడిచేశాయి. వీటిలో 16 విమానాలను ఈజిప్టు విమాన విధ్వంసక ఫిరంగులు పడగొట్టాయి.

తరువాత బ్రిటిషు, ఫ్రెంచి నౌకాబలాలు వెనక్కు వెళ్లాయని ఈజిప్షియన్ కార్యాలయం ప్రకటించింది.

బ్రిటిషు, ఫ్రెంచి సైన్యాలు సూయజ్ వద్ద దిగలేదని బ్రిటిషు పార్లమెంటులో దేశరక్షణమంత్రి శ్రీ ఆంతోనీ హీథ్ ప్రకటించారు.

శివాయ్ ద్వీపకల్పంలోని ఈజిప్షియన్ సైన్యంలో కొంత సూయజ్ ప్రాంతానికి తిప్పించుకొన్న మాట నిజమేనని, సూయజ్ సయిద్ రేవులవద్ద ఈజిప్షియన్ సైన్యం కేంద్రీకృతమైన మాటకూడా నిజమేనని బ్రిటిష్ రక్షణ కార్యాలయం తెలుపుతోంది.

సయిద్ రేవు వద్ద వంతెన నిర్మాణం చేశారు

సూయజ్ కాలువలో బ్రిటిష్ ఫ్రెంచి నౌకాబలాలు ప్రవేశించకుండా నివారించడానికి ఈజిప్షియన్లు సయిద్ రేవుకు దక్షిణాన ఉన్న ఒక వంతెనను కూల్చివేశారని పశ్చిమాసియాలోని బ్రిటిష్ కార్యాలయం ప్రకటించింది. వంతెన మళ్ళా మళ్ళా సూయజ్ కాలువలో పడిపోయింది దీనివల్ల నౌకల రాకపోకలకు ఆటంకం తప్పదు.

ఇరాక్ సైన్యం జోర్డాన్ ప్రవేశం

లండన్, నవంబర్ 4: జర్మనీలో మరిచిపోని కనపాలం ఇజ్రేల్‌కు చెప్పడానికీ, జోర్డాన్‌ను రక్షించడానికీ, జోర్డాన్ ప్రభుత్వం కోరికపై ఇరాక్ సైన్యం జోర్డాన్ ప్రవేశించిందని బెరూట్ రేడియో ప్రకటించింది.

3 వ పేజీ 5వ కాలం చూడుడు

ప్రజాశక్తి కోసం అధికంగా పన్నులు

ప్రజలు సన్నద్ధం కావాలని సంతానం విజ్ఞప్తి

కలకత్తా, నవంబర్ 3: ప్రజలు అధికంగా పన్నులు చెల్లించటం ద్వారా ద్వితీయ ప్రణాళిక విజయానికి తోడ్పడాలని, ఆర్థిక వివారణ పథకం అధ్యక్షుడు శ్రీ కె. సంతానం విజ్ఞప్తిచేశారు

"కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఎంతెంత పన్నులు విధించేదీ ప్రధానమైన అంశమే అయితే ఎవరు ఎంత విధించినప్పటికీ యీ పన్నులను చెల్లించవలసినది ప్రజలే అన్న సత్యాన్ని విస్మరించరాదు." అని అన్నారు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో చర్చలు ముగిస్తూ శ్రీ సంతానం చెప్పారు.

పన్నులు చెల్లించే విషయంలో ప్రజలు తమ పూర్వం దృక్పథాన్ని మార్చుకోవలసి ఉన్నదనికూడా వీరు కోరారు.

పర్షియాలో భూకంపం

టెహరాన్, నవంబరు 3. ఇరాన్‌లో పాకిస్తాన్, బాగ్దాద్ ప్రాంతాలలో భూకంపాలు కలిగి 90 మంది చనిపోయి నట్లు, 180 మంది క్షతగాత్రులయినట్లు టెహరాన్ రేడియో నేడు ప్రకటించింది.

డలెస్‌కు శస్త్రచికిత్స

వాషింటన్, నవంబరు 3: అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డలెస్‌కు నేడు వాల్టర్ రీడ్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేశారు. చికిత్స అనంతరం ఆయన కులాసాగా వున్నట్లు డాక్టర్లు ప్రకటించారు.

అమెరికా కార్యాలయంలో మిడ్జెంట్ శరణాగతి

న్యూయార్క్, నవంబరు 4 హంగరీలో తిరిగి మతాధికారిగా నియమింపబడిన కార్డినల్ జోసెఫ్ మిడ్జెంట్, బుడాపెస్టులోని అమెరికా కార్యాలయంలో శరణాగతి పొందారు.

పశ్చిమ కోస్తాలో నౌకా నిర్మాణ కేంద్రం

త్వరలో పరిశీలనలు

లండన్ నవంబర్ 3: భారత పశ్చిమ కోస్తాలో ద్వితీయ నౌకా నిర్మాణ కేంద్ర స్థానాలకు అవకాశాలను పరిశీలించే నిమిత్తం, ఒక బ్రిటిష్ ప్రతినిధివర్గం త్వరలో బయలు దేరవచ్చునని ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డి చెప్పారు. ఈ విషయంలో జర్మనీ, రష్యాదేశాలుకూడా అవగాహనతో ఉన్నాయని శ్రీ రెడ్డి అన్నారు తమ రష్యాపర్యటన ఫలప్రదం కావచ్చునని వీరు చెప్పారు.

ద్వితీయ ప్రణాళికను అనుసరించి జరిపే విషయమై వీరు పాశ్చాత్య దేశాలలో పర్యటిస్తున్నారు.

సన్మానాలంటే ఉబలాటం లేదు

అనంతకృష్ణ శర్మ ప్రసంగం

కళ్యాణదుర్గం, అక్టోబరు 31: "నాకు ఇక్కడ గొప్ప సన్మానం చేశారు. సన్మానాలంటే ఉబలాట పడే స్వభావం నాకులేదు. ప్రాసిన పాలకు ముక్కలూ చదివి సంతోషిస్తే అదే గొప్పసన్మానమని అనుకుంటాను" అని ఈనెల 27,28, తేదీలలో విజయకళా సమితి ఆధ్వర్యాన జరిగిన సన్మానానికి శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ సమాధానం చెప్పారు

పదిస్సుకు శ్రీ శెట్టూరి శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించారు శ్రీ శ్రీనివాసమూర్తి ఇట్లా అన్నారు: "పూర్వం నా హితైషి సభలు జరిగేవి కవి సమ్మేళనాలు జరిగేవి కవి పండితులూ, రాజాస్థానాన్ని మెరిగిన వారు నాటలో పాల్గొని ఆనందించే అవకాశాలుండేవికావు క్రమ పరిణామంలో సాహిత్యసభలు ప్రజల విజ్ఞానాభివృద్ధికి ఆనందానికి చేయూతి నివ్వడం జరిగింది."

ఆటపూరి, పేరూరి, చిలుకూరి వారల కోవకు చెందిన పండితులు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ వారి రచనలలో 'గాధాసారము' ఉత్కృష్టమైనది వారి సాహిత్య విమర్శనలన్నీ అనుకూల పర్వాలు"

సభకు శ్రేయోభిలాషులు రామకార్యులు, కలుసూరు అధ్యక్షులు కె. సుబ్బారావు మొదలయిన వారు వచ్చారు.

శ్రీ శర్మ గారికి సమితి కార్యదర్శి శ్రీ జి రామశర్మ హృదయపూర్వకం సమర్పించారు. వేదాశీస్సులతో శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మకు కనకాభిషేకం జరిగింది. కళా సమితి తరపున స్వర్ణకంకణం బహూకరించారు. శ్రీ అనంత కృష్ణశర్మను ప్రశంసిం చుతూ శ్రీ శ్రీనివాసమూర్తి ప్రాసిన "అమృతాభిషేకాన్ని" శ్రీ కందాళ శేషాచార్యులు చదివారు. ఉన్నత పాఠశాల పూర్వపక్షన సమితి తరపున శ్రీ శర్మకు రజత పాత్రను బహూకరించారు. ప్రౌఢమిక పాఠశాల ఉపాధ్యాయులు ముదిగల్లు "కళోర కవితాసమితి" తదితర సంస్థలూ శ్రీ శర్మకు సన్మాన పత్రాలూ, దుశ్శాలువలూ సమర్పించారు ఈ సన్మానం సందర్భంలో శ్రీ శేట్టూరి శ్రీనివాసమూర్తి అంగ్లమున ప్రాసిన "ఎ పెపిల్ ఫ్రంమ్ హెవన్స్"ను శ్రీ మి. వారాయణస్వామి చదివారు.

శ్రీయుతులు గడియారం వెంకటశేషశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు, దుర్భాకు కృష్ణయ్య, పూతలపట్టు శ్రీరాములరెడ్డి, తిలమర కళావిధి, పంతులమూర్తి శ్రీధర రామస్వామి మొదలైనవారు పంపిన పద్యాలనూ, సందేశాలనూ శ్రీ ఓబయ్య చదివారు. శ్రీ పర్వూర్తి కాశుమాచార్యుల ప్రసంగించారు.

సన్మానానికి శ్రీ అనంతకృష్ణశర్మ ఇటా కృతజ్ఞత చెప్పారు: "సన్మానాలంటే నాకు, ఉబలాటంలేదు. నా తల్లిదండ్రులు నాకు ఈ అలవాటును అలవరచలేదు. పెద్దలు మనకోసం దాచి ఉంచిన కానాచి చాలా ఉన్నది కానిది లోకానికి అందచేయడం ధర్మం."

ఆ తరువాత 'గాధాసారము' నుంచి పద్యాలను శ్రీ శర్మ చదివారు. శ్రీ రత్నగిరి పద్మనాభం వందన సమర్పణ చేశారు.

రెండవరోజు ఉదయం సంగీతసభ, కార్యక్రమం జరిగినది. అన్నమాచార్యుల కృతులను శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గానం చేశారు. అన్నమాచార్యుల జీవిత చరిత్రను వివరించారు.

ఆయుర్వేదౌషధములు

శాస్త్రోక్తమైన ఔషధములన్నియు మా వద్ద లభించును

సన్నాప్రగడ ఆయుర్వేదిక్ ఫార్మసీ రాజమండ్రిపురం

CONCESSION SALE

At less than half price
Only for a month
Each watch gtd 5 years

ALARM TIME PIECE
German Alarm 33/ 12/
Superior „ 34/ 14/-
Pocket watch 20/ 12/-

No 61. Size 10½
5 Jewels Rolled Gold 34/ 16/-
15 Jewels Rolled Gold 68/ 30/-

No 62 Size 7½
5 Jewels Rolled Gold 50/- 25/-
15 Jewels Rolled Gold 82/- 35/-

No 63 Size 10½
15 Jewels Waterproof 80/- 35/-
15 Jewels Non „ 70/- 32/-
5 Jewels Rolled Gold 40/- 18/-

FREE INDIA WATCH Co.
PORT BAG No. 6724. CALCUTTA-7

కలక్టర్లు, కమీషనర్లు

ఉండరాదని లోహియా సూచన

మైసూరు, నవంబర్ 3: కలక్టర్లు, కమీషనర్ల పదవులను తొలగించి వారి అధికారాలను స్థానిక సంస్థలపరం చేయాలని సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా చెప్పారు మైసూరు పురపాలక సంఘం నిర్వహించిన సన్మాన సభకు సమాధానం చెప్తూ, ప్రస్తుతం భారతి ప్రజాస్వామ్యంలో యీ పదవులకు స్థానంలేదనీ, అవి బ్రాహ్మణ్యవాది అవశేషాలు మాత్రమేనని డాక్టర్ లోహియా అన్నారు

మైసూరులో హెయిలీసెలాసీ

మైసూరు, నవంబర్ 3: ఎథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీసెలాసీ యీ సాయంత్రం యిక్కడికి వచ్చి నప్పుడు మైసూరు గవర్నర్ హనుమంతయ్య చెప్పారు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తిరావు శ్రీ సెలాసీకి పూలదండ వేశారు

తరవాత, చక్రవర్తి, జంతుప్రదర్శనశాల, చందన తైలం, పట్టు ఫ్యాక్టరీలను బృందావన ఉద్యానవనాలను చూచారు

ఆగ్రాకు హెయిలీసెలాసీ ప్రయాణం

బెంగుళూరు, నవంబర్ 4, ఎథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీసెలాసీ మైసూరు రాష్ట్రంలో రెండురోజుల పర్యటనను ముగించుకొని యీ ఉదయం ఆగ్రాకు బయలుదేరి వెళ్ళారు.

ఎన్నికల కమీషను

న్యూఢిల్లీ, నవంబరు 3 భారత జాతీయ కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు కమ్యూనిస్టు భారతీయ జనసంఘ పక్షాల ప్రతినిధులను ఎన్నికల సంఘం తమ కార్యాలయంలో ఈ నెల 12 వ తేదీన సమావేశపరచడానికి నిశ్చయించారు.

ఈ సమావేశంలో ఎన్నికల కార్యక్రమం, పోలింగు గడువు, పోలింగు గంటలు, పోలింగు స్టేషనులు లెక్కింపు కార్యక్రమం మొదలైన వివిధ విషయాలను గురించి చర్చ జరుగుతుంది

ఖద్దరు పరిశ్రమాభివృద్ధికి కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 3: పంచాయితీ సిద్ధమైన ఖద్దరు పరిశ్రమాభివృద్ధికోసం కేంద్ర ఉత్పత్తి మంత్రిత్వశాఖ వచ్చే ఆర్థిక సంవత్సరంలో అఖిలభారత ఖద్దరు గ్రామపరిశ్రమల బోర్డుకు ఒకకోటి 48 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

ఈశాలంలో ఇండోర్‌లో అఖిల భారత ఖాదీ, గ్రామ పరిశ్రమల ప్రదర్శనం ఏర్పాటుచేస్తారు. ఇందుకుగాను యీబోర్డు 2½ లక్షల రూపాయలు మంజూరు చేసింది దేశంలోని వివిధ ప్రాంతాల్లో యీబోర్డు చిన్నచిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకుగాను అదనంగా ఒకలక్ష 20 వేల రూపాయలు కూడా మంజూరు చేశారు.

పరిశ్రమల కేంద్ర సలహా సంస్థ

న్యూఢిల్లీ, నవంబరు 3: కేంద్రీయ వ్యవహారాల, భారీ పరిశ్రమల శాఖల యొక్క మంత్రి అధ్యక్షుడుగా పరిశ్రమల కేంద్రసలహా సంస్థను పునర్నిర్మించారు. పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధం, శాసనం మేరకు ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వానికి సలహా యిస్తుంది

అధ్యక్షుడుగాక ఈ సంస్థలో 28 మంది సభ్యులుంటారు. పారిశ్రామిక సంస్థల యజమానుల తరపున యీ కింది సభ్యులుంటారు. శ్రీ లక్ష్మీపతి నియోగి (భారత వాణిజ్య పారిశ్రామిక సంఘాధ్యక్షుడు,) శ్రీ బి యస్. బిర్లా శ్రీ అరవింద్ మఫుభాయ్, శ్రీ బాబూ భాయ్‌పిటాయ్ శ్రీ ఎ. డి. శెంకీస్సీ, శ్రీ కె పి బర్మన్, శ్రీ శ్రీరామ్, శ్రీ పి జాకేలవాలా. శ్రీ పి రెడ్ ముఖర్జీ, శ్రీ కె. పి. మహీంద్ర, శ్రీ రవియత్. కార్మికుల తరపున శ్రీ వి. పి. గోయంకా డాక్టర్ విక్రమ్ ఎ సారాభాయ్ శ్రీ పి. ఎల్. రామకృష్ణన్ శ్రీ యం దండేకర్.

పారిశ్రామిక సంస్థల సిబ్బంది తరపున ప్రతినిధులు. శ్రీ యస్ ఆర్. వాసవిడ, శ్రీ మైకేల్ జాన్‌సన్, శ్రీ యస్. ఏ డాంగే బాడుకందార్ ప్రతినిధులు. శ్రీ బి పి ఘోష్ (యం. పి) శ్రీమతి రమాకరణ. శ్రీ ఆర్ వెంకట్రామన్ (యం పి) శ్రీ అశోక మెహతా (యం పి.) డాక్టర్ కె యస్ కృష్ణన్ (డైరెక్టరు, నేషనల్ ఫిజికల్ లేబరేటరీ) ఇతర పక్షాలు శ్రీ ఎ రామస్వామి మొదలియార్ (యం. పి) శ్రీ ఆర్. యస్. దేశముఖ్ (యం పి.) శ్రీ గుడ గోవిందదాసు, డాక్టరు వి. కె ఆర్. వి రావు, (డైరెక్టరు, తిరీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్సు,)

డాక్టర్ ఆర్ బాలకృష్ణ (మద్రాసు విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర ఆచార్యులు)

ధేబర్, జయప్రకాశ్ పాదయాత్ర

సూరత్, నవంబరు 2. గుజరాత్ నుంచి ఢిల్లీవరకు భూదానపాద యాత్రా సభలలో, కొద్దిరోజుల పాటు, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్, జయప్రకాశనారాయణ, శ్రీ శంకర్ రావు దేవ్ పాల్గొంటారు. ఈ నాయకులు ఏ ప్రదేశంలో, యాత్రలో చేరదీ తరువాతి ప్రకటింపబడుతుంది

ఈ పదయాత్రా దళం ఫిబ్రవరి 2 వ తేదీ వ్యాపకూరునుండి బయలుదేరి యీ నెలల్లో 2500 మైళ్లు నడిచారు శ్రీరత్న తమిళనాడు, ఆంధ్ర మైసూరు, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో 272 గ్రామాలు సందర్శించారు.

వినోబాజీకి సుస్తి

మన్యజ్వరం, రక్తపోటు

కోయంబత్తూరు, నవంబరు 3 వినోబాజీకి సుస్తిగా వున్నట్లు తెలుస్తున్నది

ఆయన మామూలుగానే నెల్లిగేండన్ పల్లెమంచి పదయాత్రకు పూనుకున్నారుగాని 15 అడుగులుగూడా వెయ్యలేక ఆగిపోయినారు. ఆయన్ను వెంటనే కొడుమాడ పనుకొని ధర్మపురం కాలూకాలూని పాకుండడం అస్వస్థతకి తీసుకుపోయారు

ఆచార్య కాకా రక్తపు పోటు వల్ల బాధపడుతున్నారని, ఆయన కొన్ని రోజులపాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు ప్రకటించారు

అక్కడనుంచి శ్రీ వినోబాజీని ధర్మపురం రమాదారి బంగళాకు తీసుకువచ్చారు 6 గురు పెద్దడాక్టర్లు ఆయనకు వైద్యం చేస్తున్నారు

వినోబాజీకి రక్తపుపోటేగాక, మన్యజ్వరంగూడా వచ్చినట్లు ఈ డాక్టరు తెలుపుతున్నారు డాక్టరు ఆయనకు రక్తం పరీక్ష చేయించమని సలహా యిచ్చారు కాని ఆయన తిరస్కరించారు.

వినోబాజీ రోజూ కాలు మూత్రం విశ్రాంతి తీసుకోవాలనికూడా ఆదేశించారు

పదయాత్రి శ్రీ అర్యనాయకం నాయకత్వం పాగిపోతూనే వుండాలని గూడా ఆదేశించారు

ఉద్యోగ వార్తలు

హైదరాబాదు, నవంబరు 3 ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయినందున 1956 నవంబరు మొదటి తేదీనుంచి ప్రభుత్వం ఈ క్రింది ఉద్యోగ నియామకాలు చేసింది

హైదరాబాదు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఇంతి వరకు పనిచేసిన శ్రీ శివకుమార్ లాల్ ఆంధ్రప్రదేశ్ అదనపు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఇక ముందు పని చేస్తారు. హైదరాబాదు నగర పోలీస్ కమీషనర్ శ్రీ పి రంగస్వామి అయ్యంగార్ అదే ఉద్యోగంలో ఇక ముందుకూడా కొనసాగుతారు

మెదక్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ప్రభాకర్ పంథీ హైదరాబాదు నగరపోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా కొనసాగుతారు

అవినీతి నిరోధక శాఖ డైరెక్టరుగా శ్రీ సి పి పాటిల్ నియమితులైనారు.

అవినీతి నిరోధక శాఖ సహాయ డైరెక్టరుగా శ్రీ వి. ఎస్ నారాయణ మూర్తి నియమితులైనారు. హైదరాబాదు రహస్యపోలీసు ప్రత్యేకశాఖ సూపరింటెండెంట్ శ్రీ ఆర్ నారాయణస్వామి ఆంధ్రప్రదేశ్ రహస్య పోలీసు ప్రత్యేకశాఖ సూపరింటెండెంట్‌గా నియమితులైనారు.

నల్లగొండజిల్లా పెనుమల్లడ్డి శ్రీ వి ఆర్. కొరాట్‌కర్ను జిల్లా మేజస్ట్రేట్‌గా నియమించారు.

నల్లగొండజిల్లా పెనుమల్లడ్డిగా మరుబూబ్ నగరం జిల్లా పెనుమల్లడ్డి శ్రీ మసూద్ ఆలీని బదలాయించారు.

ఆంధ్రా బార్ కౌన్సిల్ పరీక్షలు

హైదరాబాదు, నవంబరు 1: ఆంధ్రా బార్ కౌన్సిల్ ఈ సంవత్సరం నిర్వహించే పరీక్షలు ఈనెల 24, 25 తేదీలలో జరుగుతాయి పరీక్షలు పూర్తయ్యేవారికి 7 తేదీనుండి ప్రతిరోజూ హాయంత్రం 4 గంటలనుండి 7 గంటలవరకూ హైకోర్టు సమీపంలో ఉన్న "సిటీ కాలేజ్"లో తరగతులు నిర్వహిస్తారు.

పరీక్షలు ఆయా తేదీలలో ఏ వేళలలో జరిగేదీ కౌన్సిల్ నోటీసు బోర్డులో ప్రకటిస్తారు

ఖైదీలకు సౌకర్యం

హైదరాబాదు, నవంబరు 3 ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో రాష్ట్రంలోని ఖైదీలకు హైదరాబాదు ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపు సౌకర్యాల వివరాలివి; ఇంతి వరకూ ఖైదీలు అనుభవించిన శిక్షకాలాన్ని సంవత్సరానికి నెల చొప్పున 6 నెలలకు మించకుండా ఇక ముందు అనుభవించదలచిన శిక్షకాలాన్ని తగ్గిస్తారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం లభించే శిక్ష తగ్గింపుకాక ఈ తగ్గింపును కూడా ఇస్తారు 1956 నవంబర్ మొదటి తేదీ నెల్కు గా శిక్ష తగ్గింపు సౌకర్యం ఇస్తారు.

ఈక్రింద వివరించిన ఖైదీలకుఈసౌకర్యం వర్తించదు

(ఎ) హైదరాబాదు రాష్ట్రంలోని న్యాయస్థానాలు శిక్షలు విధించగా ఇతర ప్రాంతాలలోని జైళ్ళలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు.

(బి) ఇతర ప్రాంతాలలోని న్యాయస్థానాలు శిక్షలు విధించగా హైదరాబాదు రాష్ట్రంలోని జైళ్ళలో శిక్షలు అనుభవించుతున్న ఖైదీలు.

(సి) ఇంకా విచారణ జరుగుతున్న ఖైదీలు.

రాజ్యాంగంలోని 7 వ షెడ్యూలు జాబితాలోని చట్టాలను ఉల్లంఘించిన నేరాలు చేసిన ఖైదీలకు ఈ సౌకర్యం వర్తించుటుంగి.

ప్రతి ఒక్కరికీ న్యాయం కలుగుతుంది

ఆంధ్ర ముఖ్యమంత్రి హామీ

తెలంగాణాలో తిరిగి ప్రజల యిబ్బందులు తెలుసుకోవాలని సంకల్పం

హైదరాబాదు, నవంబరు 3: "తెలుగువారు అయినా, కాకపోయినా ప్రతిఒక్కరికీ ప్రభుత్వం న్యాయం కలిగిస్తుంది. హైదరాబాదు స్వస్థలంగా స్థిరపడిపోయినవారు అందరితో పాటు తమకు సమానావకాశాలు లభిస్తాయని అన్యాయం జరగదని నిశ్చితంగా ఉండవచ్చు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హామీ యిచ్చారు.

నిన్న సాయంత్రం వివేకవర్ధిని కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, "ఆదరాబాదరాగా పనులు చేసివేయాలని నేను అనుకోవడంలేదు. రాష్ట్రమంతటా, ముఖ్యంగా తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో తిరిగి ప్రజల కష్టసుఖాలు, స్వయంగా తెలుసుకొంటాను. ఆ తరువాతనే చేయవలసినపనులను ఉపక్రమిస్తాను" అని చెప్పారు.

సభకు మంత్రి శ్రీ గోపాలరావు అధ్యక్షత వహించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు శ్రీ కొను బ్రహ్మానందరెడ్డి ఎస్. బి పి. పట్టాభి రామారావు, వి బి రాజు, పి తిమ్మారెడ్డి ప్రభృతులు కూడా హాజరైనారు శ్రీ వి. బి. రాజు ముఖ్యమంత్రిని, యితర మంత్రులను సభికులకు పరిచయం చేశారు.

హైదరాబాదు వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ శ్రీధరరావు ముఖ్యమంత్రికి, మిగతా మంత్రులకు, వివేకవర్ధిని సంఘంతరపున హృదయపూర్వకంగా స్వాగతం చెలుతూ ఆంధ్ర ప్రదేశ్ యేర్పడి పందకు పంతోషం కలడించారు

ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రంకోసం ఉద్యమంగా కృషి ప్రారంభించిన దక్షిణాది కొండా వెంకటప్పయ్య, ఆత్మబలిదానంద్వారా, ఆంధ్రరాష్ట్రం సాధించిన శ్రీ పొట్టి శ్రీరాములకు జోహార్లర్పించారు.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో యిలా అన్నారు "ఇదివరకు ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాట్లాడినంతి స్వేచ్ఛగా, యిప్పుడు ముఖ్యమంత్రిగా మాట్లాడలేను. జాగ్రత్తగా మాట్లాడవలసి ఉంటుంది కొంతం, ఏమిమాట్లాడినా మాటయిచ్చినట్లే అవుతుంది గనుక.

"ఇప్పుడు ప్రపంచ పరిస్థితి చాలా ప్రమాదంగా ఉన్నది. బలవంతుడిదే రాజ్యమన్నట్లున్నది. అతి బలీయమైన రాజ్యం ఒకటి తిటస్థంగా ఉండిపోయింది. ఇది ప్రపంచయుద్ధానికి దారితీస్తుందేమోనని, మన ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆందోళన పడుతున్నారు మనం ప్రాజెక్టులకు ఎన్నో కోట్లు ఖర్చుచేశాము కట్టబడి అంతా అయింది. కాని వాటికి అనుబంధపనిచేతులుపుల వగైరాలకు ఉక్కు లేదంటున్నారు. మూడు సంవత్సరాలుగా, ప్రాజెక్టులు నిరుపయోగానికి రాకుండా అలాగే ఉన్నాయి. ఈ స్థితిలో ప్రపంచయుద్ధమే వస్తే ఏమవుతుంది ఏదేశానికి చెందినవారైనా ప్రపంచ ప్రజలందరూ, శాంతి కాముకులని, తటస్థవైఖరి న్యాయం జరగాలని కాంక్షిస్తున్నారు. శాంతి పరిరక్షించి, అందుకోసం కృషిచేసేవారిని మనం బలపరుద్దాం."

ఆంధ్రప్రదేశ్ విషయం ప్రస్తావించిన ముఖ్యమంత్రి యిలా అన్నారు. "ముఖ్యమంత్రిని అయినందుకు, నేను అతిశయంతో పొంగిపోవడంలేదు. కదలికలో కాటు, పెద్ద బాధ్యతలు కూడా మీద పడడమే యింగుకు కారణం అయినా, నాకు తెలియని విషయాలను తెలుసుకోవాలని అభిలాష పడుతున్నాను. ప్రజల అవసరాలేమిటో, వారి యిబ్బందులు లేమిటో తెలుసుకొంటాను. హైదరాబాదుకు చక్కని సంస్కృతి ఉన్నది ఎక్కడికివెళ్లినా, ఘనంగా పత్కరిస్తారు. ఈ పదుడా లన్నీ జయటకు కన్పించేవి అయితే అంతర్యంగా ప్రజల భావాలేమిటి, వారి సమస్యలేమిటి తెలుసుకొనడం అవసరం కలకాలాలో కాంగ్రెసుసంఘ సమావేశానికి వెళ్లివచ్చిన తరువాతి, తెలంగాణాలోనూ, యితరత్రా పర్యటించి, ప్రజల భావాలను తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తాను. అవసరమైన సలహా లిచ్చి, కాస్త త్రోవ చూపిస్తే ప్రజలు, తమ సమస్యలను తామే పరిష్కారంలో గలుగుతారు.

విద్యావిధాన సంస్కరణ విషయం చెబుతూ ఇలా అన్నారు: "ప్రతి కళాశాల విద్యార్థులను కలుసుకోవడం నాకు సాధ్యంగాదు. ఇలాంటి సభలలో నే కలుసుకోవడానికి ప్రయత్నిస్తాను యువకులను కలుసుకోవడం మంచే నాకెంతో వరదా. విద్యకోసమే ఎక్కువగా డబ్బు ఖర్చుచేయాలని మీ ప్రధానాచార్యులు అన్నారు నిజమే అలా చేయవలసిందే. విద్యావిధానాన్ని సంస్కరించాలని కూడా ఆయన అన్నారు. ఒప్పుకొంటాను. కాని ఆ సంస్కరణ ఆనేది ఎక్కడ జరగాలి, ఎలా జరగాలి అన్నదే సమస్య. విద్యావిధాన సంస్కరణకు అనేక సంఘాలు, కమీషన్లు ఏర్పడ్డాయి అనేక శిక్షణాలు చేశాయి ఇంకా యీ విషయం దర్పణంలో నే ఉన్నది. ఏ సంస్కరణ అయినా, దేశం మొత్తంమీద జరగాలి కాబట్టి ఆ పని ప్రవీణులకు వదలి పెడ్దాం."

అన్యాయులు శ్రీ ఎన్నోటే, వివేకవర్ధిని సంఘ పుటుపూర్వ వ్యక్తిత్వాలను వివరించారు. ఈ దేశంలో విద్యపైన ఖర్చు క్రమేణా పెరుగుతోందని, మధ్యతరగతి ప్రజలకు, అంతిమ తిప్పుకవ తరగతి ప్రజలకు విద్య అందుబాటులో లేకుండా పోతున్నదని ఉపకారవేతనాలు యిస్తుటికన్నా ఎక్కువమందికి ఇవ్వడం అవసరమని శ్రీ ఎన్నోటే విజ్ఞప్తిచేశారు.

అంతిమంగా కళాశాల ప్రధానాచార్యులు విద్యాశాఖ ఎక్కువ ఖర్చు చేయాలని, రక్షణశాఖ తరువాతి, ఎక్కువ ఖర్చు అవసరమైనశాఖ ఇదేనని పెద్దప్రాజెక్టుల నిర్మాణానికి మాకూ, విద్యకు తరువాతస్థానమే యివ్వాలని అన్నారు యువతీయువకులను సత్పౌరులుగా దిద్దే విద్యావిధానాన్ని అమలు జరపాలని అన్నారు.

కళాశాల విద్యార్థిసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పురుషోత్తమరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు

చిన్న సేలంనుంచి చెంగల్పట్టుకు రైలుమార్గం

న్యూఢిల్లీ, నవంబర్ 3: చిన్న సేలం నుంచి, కొళ్ళకురిచి, తిరువణ్ణామలై, వందవాశి మీదుగా చెంగల్పట్టుకు కొత్తగా మీటర్ గేజి రైలుమార్గాన్ని నిర్మించే విషయమై పరిశీలన జరపటానికి రైల్వే మండలి ఆమోదించింది

చిన్న సేలంనుంచి, చెంగల్పట్టుకు మధ్య దూరం 120 మైళ్ళు.

నేపాలుకు చైనా సహాయం

కాట్మాండు, నవంబరు 5: నేపాలుకు చైనా 2 కోట్ల రూపాయలు నగదు రూపంలోను, 4 కోట్ల రూపాయలయంత్రాలు, ఇతర సామగ్రి రూపంలోను సహాయం చెయ్యడానికి ఆమోదించినట్లు నేపాల్ చైనా సహాయ ఒడంబడిక ద్వారా తెలుస్తున్నది.

ఇందులో నగదు రూపమైన సహాయంలో 1 కోటి రూపాయలు 1956-57 మొదటిపద్దులో ఇస్తారు. మిగిలిన దాన్ని 1957-58 మొదటిపద్దులో ఇస్తారు

ఈ సహాయం చెయ్యడానికి చైనా ఎటువంటి షరతులనుగాని పెట్టలేదు చైనా పాంతికులనుగూడా పంపించదు ఖర్చు కార్యక్రమ వివరాలు అడగదు.

శ్రీ ప్రకాశ కాశీకి రాక

కాశీ, నవంబరు 3: బొంబాయి రాష్ట్ర గవర్నరుగా నియమితులైన శ్రీ శ్రీ ప్రకాశ ఈ నెల ఉదయం ఇక్కడికి వచ్చారు. స్టేషను నుంచి నేరుగా హరిశ్చంద్ర ఘాటుకు వెళ్ళి కొడుకు తిలోత్తమన్ అస్థికలను గంగలో కలిపారు

తిలోత్తమన్ మృతికి సంతాపం తెలియచేస్తూ తమకు పూర్వధూతి పంచేశాలను పంపిన వారందరికీ కృతజ్ఞత తెలియచేస్తూ శ్రీ శ్రీ ప్రకాశ ఒక ప్రకటన చేశారు

ఈ నెల 16 వ ఇక్కడినుంచి మదరాసుకు శ్రీ శ్రీ ప్రకాశ వెళ్తారు అక్కడ కొన్ని రోజులుంటారు. వచ్చే నెలలో బొంబాయి గవర్నరు పదవిని స్వీకరిస్తారు.

చంపావతి నదిలో లారీ ప్రమాదం

గజపతినగరం, అక్టోబరు 31: ఒక లారీ మొన్న చంపావతినది దాటుతుండగా ప్రవాహ వేగానికి కొట్టుపడి కొంతదూరం కొట్టుకుపోయింది.

ఒక స్త్రీ తప్ప, మరికొన్ని ఇతర సామానులూపోయి సుమారు ఒక వెయ్యి రూపాయలు నష్టం కలిగింది

నదిమీద ఇక్కడ వంతెన లేనందువల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడవలసి వస్తోంది.

గుడవల్లేరు, నవంబరు 2. వాణిజ్య

మండలి కొత్త భవనానికి కృష్ణా గుంటూరు జిల్లాల వాణిజ్య సంస్థల శాఖ ప్రత్యేకాధికారి శ్రీ బంగారు రాజు ప్రారంభోత్సవం చేశారు గాంధీ, నెహ్రూ, పటేల్‌ల చిత్రపటాలను ఆవిష్కరించారు.

ఆకాశవాణి

మంగళవారం నవంబరు 6

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6 55 ప్రసార విశేషాలు 7- తెలుగు వా 7.15 వాద్యసంగీతం (రి) 7-30 ఆర్. గురుమూర్తి కృష్ణన్ (మద్రాసు) 8 అంగ్ల వా 10-10 మూడవక్రికెట్ చెస్టుపై కామెంటరీ కలకత్తా

మ॥ 12.30 మా॥ పాఠశాల 1 క్రికెట్ పై కామెంటరీ 1.40 హిందీ వా 1-50 తెలుగు వా. 2 సితార్ 2-10 ఉ॥ పాఠశాల గద్య వాద్యము నిర్మాతలు సముఖం వెంకటకృష్ణమ్మ నాయకుడు (1 ప్రసంగం) 2 40 సితార్ 2 50 ప్రా॥ పాఠశాల 3.20 క్రికెట్ పై కామెంటరీ.

సా॥ 5 30 ద్విభాష్యం జానపదగేయ కథ యెలి 5. 5 45 సంగీత శిక్షణ. 6 స్థానిక ప్రకటనలు 6 5 ప్రాంతీయ వా. 6.15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7.15 పురాణ కాలక్షేపం 7 30 చిలకలూరిపేట వెంకటేశ్వర శర్మ అన్నవరపు రామస్వామి యెలి 5 ఎలా పోమన్న మృదంగం 8.45 పుస్తక సమీక్షణ ప్రదర్శనాశిక్షణ (రేడియో నివేది) ఢిల్లీనుండి రిలే 9 ఆంగ్ల వా 9-15 సాహిత్య సంధిని-స్వీయకవిత పద్మయాడి గోపాలకృష్ణయ్య 9-30 ఎ ఎ ఆర్. వాద్యబృందం 10- ప్రసార సమాప్తి

మద్రాసు (ఎ)

ఉ॥ 6 50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళము వా॥ 7-30 ఆర్ గురుమూర్తి ఆర్ కృష్ణన్.

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాల (తమిళం) 1 మహిళామండలి జేబుబంధుచి త్తిరంజన్ దాస్ (ప్రసంగం) పాంథిక సంక్షేమం - కుటుంబ సంక్షేమం (ప్రసంగం) 1 30 (రి) 1-40 హిందీలో వా॥ 1 50 (రి) 2 తమిళ మువ వా॥ 2-10 పాఠశాల (రి) 2-40 పారంగి 3-50 పాఠశాల (రి)

సా॥ 5 పాశ్చాత్య సంగీతం (రి) 5-30 కె. వి. శాంతి - యెలి 5 6-05 ప్రాంతీయ వా॥ 6-15 ఆర్. గురుమూర్తి, ఆర్. కృష్ణన్ 7-15 తమిళము పాటలు 7 30 కె ఎల్. సైగల్ (రి) 7-45 మన్నార్ గుడి పాంత్రిఅయ్యాల్ - గోటువాద్యం (తిరుచి) 9 సుగమ సంగీత్ 9-15 పంకజ్ మల్లిక్ పేరుకొన్న స్వరూప (హిందీ (ప్రసంగం) 9-30 విజయవాడ వలె 10 గానలహరి (రి) 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 (రి) 7-30 ఎ వలె 8 అంగ్ల వా

10-10 క్రికెట్ పై కామెంటరీ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మా॥ పాఠశాల 1 (రి) 1-30 అంగ్ల వా 1-40 (రి) 1,50 తెలుగు వా 2 సుగమ సంగీత్ 2 10 ఉ॥ పాఠశాల 2 40 సితార్ 2-50 ప్రా॥ పాఠశాల 3-20 క్రికెట్ పై కామెంటరీ.

సా॥ 5 ఎలెవె 5-50 స్థానిక ప్రకటనలు 6 అంగ్ల వా 6-5 ప్రాంతీయ వా 6 15 గ్రామ॥ 7 తెలుగు వా 7-5 పురాణ కాలక్షేపం 7-30 తమిళ ప్రసంగం 7 45 ఎలెవె 8-45 ఢిల్లీవలె 9 అంగ్ల వా 9-15 తమిళ సీరియల్ వలల 9 30 తిరుచివలె 10 ఎలెవె 10-30 ప్రసంగం

హైదరాబాద్

ఉ॥ 6.50 సుప్రభాత్ 7 తెలుగున వా. 7-15 సరస్వతీ మహాదేవన్ 7-45 కన్నడమున వా. 8 అంగ్లమున వా 8-15 హిందీలో వా. 8-30 ఖయాల్ 8.45 గీత్, ఘజల్.

మ॥ 12-30 (రి) 12-50 మరాఠీలో వా. 1 (రి) 1 30 తెలుగున వా. 8-45 పాఠశాలలకు (హిందీ, ఉర్దూ)

సా॥ 5-30 గీత్ ఘజల్ 5.40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6 మరాఠీలో కార్యక్రమం 6-30 (గ్రామసీమ 7 ఎలువును ఆయాదు చేయుపద్ధతులు (ప్రసంగం) గీతావళి-ఎం. కనకదుర్గాంబ 7 తెలుగున వా 7-15 ప్రగతి నివేదిక. గీతావళి-ఎం కనకదుర్గాంబ 7-30 హిందీలో ప్రసంగం 7 45

బ్రిటిష్ తిరస్కారం

1వ పేజీ 3వ కాలం తరువాయి

గైడ్ స్కూల్ ఆడిగారు.

ఏమైనాసరే సూయెజ్‌లో తమ సైన్యం ఉండడం అవసరం అని శ్రీ లాయిడ్ అన్నారు

"పిన్గుసిగు" అని కార్మిక సభ్యులు కేకలు పెట్టారు.

"యుద్ధకాంక్షులు", అని మరి కేకలు పెట్టారు.

"మీరు యుద్ధం సాగించాలనే చూస్తున్నట్లుగా" అని నిందించారు.

సమితి సమ్మతంలేక పశ్చిమ సీరియాలో శాంతి ఏర్పడనని శ్రీ లాయిడ్ వాదించ బోయారు.

కార్మిక సభ్యులు అల్లరిచేసి లేచి పోయారు.

సరాయేజ్ కాలువ ఆక్రమించుకుంటాం

సూయెజ్ కాలువను ఆక్రమించు పని అతిరివాత ఇజ్రేల్ సైన్యాన్ని ఈజిప్టు భూభాగం నుంచి తరలి పోయేలా చూడగలరని ప్రధాని శ్రీ ఈడెన్ శాంతి రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

కాల్వక్రమబద్ధీకరణ చేసిన దేశ చర్యేనని ప్రజలే గమనించగలరని శ్రీ ఈడెన్ అన్నారు.

బ్రిటిష్ సైన్యం సూయెజ్‌ను ఆక్రమిస్తే కాని ఇజ్రేల్ సైన్యం తిరిగి పోదన్నారు.

ఈడెన్ యుద్ధ చర్యలను పూర్వ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ అభినందించారు.

ఈజిప్ట్ న్యాయబుద్ధి చూసి సిగ్గుతో తలవంచుకున్నాం

స్వదేశం వచ్చిన బ్రిటన్‌ల కథనం

లండన్, నవం 8. ఈజిప్టునుంచి స్వదేశం వచ్చిన బ్రిటన్లు, విలేఖరులతో మాట్లాడుతూ, బ్రిటిష్ ప్రభుత్వం పాలిక చర్యలకూ, ఎంతో విచారించారు.

ఈజిప్టుపై బ్రిటిష్ విమానాలు బాంబులు వేయడం ప్రారంభించిన తరువాతకూడా ఆ దేశంలో ఎవ్వరూ బ్రిటిష్ దళాలపై రాళ్లు విసిరి పలకరించ లేదు పరిహాసం, ఎంతో మన్నించి ఆదరించారని చెప్పారు.

"ఈజిప్షియన్ల న్యాయబుద్ధి, బ్రిటిష్ పైలట్లపట్ల దురంతాలూ, ఈడెన్ ప్రభుత్వం దుండగం చూసి, ఈజిప్షియన్ల చమత్కారంలో మేం సిగ్గుతో తలలు వంచుకోవలసి వచ్చింది." అని ఒకరన్నారు.

స్వదేశం వెళ్లిపోవాలని పిలిచి ఈజిప్టు ప్రభుత్వం పనల పదుపాయాలూ పనుకూర్చింది.

వేల్స్‌లో గని కార్మికుల సమ్మె సంకల్పం

బ్రిటన్ యుద్ధచర్యలకు విరసన సూచకంగా దక్షిణ వేల్స్‌లోని గని కార్మికులు సమ్మె చెయ్యాలని తీర్మానపడ్డారనీ, మంగళవారం ఆటో ఇటో నిర్ణయమౌతుందనీ కార్మిక నాయకులు చెప్పుతున్నారు.

ఆక్స్‌ఫర్డ్ అధ్యాపకుల నిరసన

ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఇతర కళాశాలాధిపతులు మొత్తం 17 మంది, సమితి సిద్ధాంతాలకు విరుద్ధంగా బ్రిటన్ దౌర్జన్యానికి దిగినందుకు నిరసిస్తూ "టైమ్స్" పత్రికకు లేఖ వ్రాశారు.

ఈడెన్ ప్రకటనకు కెనడా ఆమోదం

లండన్, నవంబరు 8. ఈడెన్ ప్రకటన ప్రోత్సాహకరంగానే వుంటుందని కెనడా ప్రధాని శ్రీ లాయిడ్ సెంట్ లారెంట్ అటావాలో అన్నారు.

అంతర్జాతీయ రక్షణ దళాన్ని ఈజిప్టుకు పంపాలని మొన్న సమితిలో కెనడా ప్రతినిధి చేసిన సూచనపై కెనడా బ్రిటన్, ఫ్రాన్సు అమెరికాలతోనూ, ఇతర కామన్వెల్తు దేశాలతోనూ సంప్రదిస్తోంది.

కెనడా సూచనపట్ల బ్రిటను అమెరికాలు సుముఖభావం తెలుపుతున్నాయి.

సూయెజ్‌కు ఆస్ట్రేలియా సైన్యాన్ని పంపాలనే ప్రతిపాదన ఏదీ ఆస్ట్రేలియా మంత్రివర్గం చర్చించలేదట

దేశ భక్తుల ఉడతా భక్తి

సైప్రస్‌లో నలుగురు బ్రిటిష్ సైనికులవధ

త్రిపోలీ, నవంబరు 8 ముగ్గురు బ్రిటిష్ సైనికులను ఒక బ్రిటను వైమానికుని సైప్రస్ జాతీయవాదులు దంపాగా ఆ జాతీయవాదులను పట్టుకునే పేరుతో బ్రిటిషు అధికారులు జాజా విధాలయిన గాలింపులు ప్రారంభించారు

సమితి సర్వసభ్య సమావేశం

రష్యా ప్రతినిధులకు షెపిలోవ్ నాయకత్వం

పారిస్, నవంబరు 8. ఈనెల 12వ తేదీనుంచి న్యూయార్కులో జరిగే సమితి సర్వసభ్యసమావేశంలో పాల్గొనే రష్యా ప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి శ్రీ షెపిలోవ్ నాయకత్వం వహిస్తారు విదేశాంగశాఖ ప్రథమఉపమంత్రి శ్రీ కుజ్నెట్‌సోవ్, వాషింగటన్‌లోని రాయబారి శ్రీ జాదాన్, సమితిలోని శాశ్వత ప్రతినిధి శ్రీ సాబాలోవ్ కూడా ఈ వర్గంలో ఉంటారు

ఢిల్లీలో ఈనెల 5 నుంచి జరిగే సమితి విద్యా సాంస్కృతిక సమితిలో పాల్గొనే బ్రిటను ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన విద్యాశాఖ మంత్రి శ్రీ జేండీ ఎడ్కాన్ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది ఈయన రావడంలేదన్నది న్యూఢిల్లీ పరిస్థితి పై ఆధారపడి ఉన్నదట

ఆస్ట్రేలియా కార్మిక పక్షం నిరసన

సూయెజ్‌లో బ్రిటన్ చర్యను సమర్థిస్తూ ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ మెంజీస్ చేసిన ప్రకటనను కార్మికపక్షం వ్యతిరేకించింది ఈజిప్టు బ్రిటన్ చేసిన తుది హెచ్చరిక విషయంలో కూడా ఈ పక్షం బ్రిటన్ కార్మిక పక్షాన్నే సమర్థించింది

పెకింగ్‌లో

పేకింగ్‌లోని ప్రదర్శకులు పెకింగ్‌లోని బ్రిటిషు రాయబారి కార్యాలయానికి మటూ చేరారు ఫ్రాన్సు బ్రిటన్‌ల చర్యను విరసిస్తూ నినాదాలు చేసి, ఈజిప్టు రాయబారి కార్యాలయాన్ని చేరారు.

తాయ్‌లాండ్‌లో

తాయ్‌లాండ్‌లోని ముఖ్య కాలువ రాజధానిపక్షాల నాయకులూ బ్రిటన్ ఫ్రాన్సుల చర్యను నిరసిస్తూ సంయుక్త ప్రకటన చేశారు. దక్షిణాసియా రక్షణ ఒడంబడికనుండి తాయ్‌లాండ్ విరమించుకోవాలనివీరు కోరారు.

శ్రీ నాసర్‌కు తమ సానుభూతిని తెలియజేస్తూ తంతివార్తా సందేశం ఇదేవిధంగా కార్మికపక్షం కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

కొలంబో రాజ్యాలను సమావేశపరిచే ఆలోచన

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సమావేశానికి వాండిగా కొలంబో రాజ్యాలను సమావేశపరచాలని ఇండోనీషియా ప్రధాని డాక్టర్ శాస్త్రామి తోటే ప్రతిపాదించదలచినట్లు ఇండోనీషియా మంత్రివర్గ పత్యుడొకరు తెలిపారు ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశానికి రష్యాను ఆహ్వానిస్తారా అని ప్రశ్నించగా, రష్యా ఆసియాదేశం కాని, ఆఫ్రికా దేశంకాని కాదు అన్నారు.

యుద్ధంలో ఒక ఘట్టం సమాప్తి

టెల్ అవీవ్, నవంబరు 4: గాజా నగరమూ, శిశాయ్ ఎడారీ కాబట్టి అంతా ఇజ్రేల్ దాడిసైన్యం స్వాధీనం కావడంతో ఒక విధంగా ఈజిప్టు యుద్ధంలో ఒక ఘట్టం సమాప్తమైనట్లే

గాజాపట్టణం రెండు ఈజిప్షియన్ పటాలాలు లొంగిపోయాయి

సూయెజ్ కాలువకు 18 మైళ్ళ దూరంలో శిశాయ్ ద్వీపకల్పాన్ని యాపత్తూ ఆక్రమించు కోడంతో ఇజ్రేల్ సైన్యం తాము తలపెట్టిన కార్యం పూర్తయిపోయినట్లు అక్కడితో నిలిచి పోయి, ఆక్రమించుకున్న భాగంలో అక్కడక్కడ మిగిలిన ఈజిప్షియన్ పటాలాలను లొంగదీసుకోవడానికి కృషి చేస్తోంది.

సూయెజ్ కాలువదాకా వెళ్ళాలని వీరు సంకల్పించినట్లు లేదు పశ్చిమ దరకూడపచ్చి అక్కడితో ఆగిపోయారు

నిన్న రాత్రిఅంతా దాదాపుఎక్కడా పెద్దయుద్ధమే మీ జరగలేదు

ఈజిప్టు వైమానిక నౌకా బలాలను ధ్వంసంచేసి బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలు సూయెజ్ ప్రాంతంలో దింపడానికి పన్నాహాలు జరుగుతున్నాయి.

పాశ్చాత్యసైన్యాలు దిగగానే ఎదిరించడానికి అలెగ్జాండ్రియా పద్ధి పయిన్ రేవుపట్టణ ఈజిప్టు తమసైన్యాన్ని అంతనీ కేంద్రీకరించింది.

బ్రిటిష్ ఫ్రెంచి నౌకాబలాలు సూయెజ్ కాలువ ప్రవేశంపకుండా కాలువలో తమ నౌకలను ముంచి వేసింది ఇదివరకే బ్రిటను ఫ్రాన్సులు ఒక నౌకను ముంచాయి. దీనితో సూయెజ్‌లో ఇప్పుడు పాశ్చాత్య నౌకాబలాలు ప్రవేశించడం అసాధ్యం

శిశాయ్ ద్వీపకల్పంలో ఇజ్రేల్‌కు విజయం లభించిందంటే కారణం, ఇజ్రేల్ అధికారులే చెప్పుకున్నట్లు, బ్రిటిష్ ఫ్రెంచి విమానాలు బాంబులు ప్రయోగించి ఈజిప్టు విమాన నౌకాబలాలను ధ్వంసంచెయ్యడమేకారణం బ్రిటన్ ఫ్రాన్సులు తోడ్పాటు చేసుకోకపోతే ఇజ్రేల్‌కు పరాజయం కలగవలసిందే ఎంగబల్లంటే శిశాయ్ నుంచి ఉపసంహరించుకున్న సైనిక బలమూ తక్కువలేదు ఇజ్రేల్ విమానబలంతో పోలిస్తే ఈజిప్టు విమానబలం తక్కువే

కాని ఇప్పుడుదాదాపు 105 ఈజిప్టు విమానాలను బ్రిటన్ ఫ్రాన్సులు ధ్వంసం చేశాయి

ఈజిప్టు సైనికబలంలో దాదాపు సగం శిశాయ్ ద్వీపకల్పంలో ఉందనీ, మరోగంట యుద్ధంలో ఈ సైన్యాన్ని అంతనీ ధ్వంసం చేసేశారనీ ఇజ్రేల్ సైనికాధికారులు చెప్పుకుంటున్నారు

కాని దాదాపు ఆ సైన్యం అంతనీ సూయెజ్ ప్రాంతానికి చేర్చినట్లు శ్రీ నాసర్ చెప్పారు.

కరాచీ, నవంబరు 8 భారతి నగరంలో అల్పసంఖ్యాకుల నితిగతులను పరించి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ సురావర్దీ భాష్యతిప్రధాని శ్రీ షెహ్రూకు ఒక ఉత్తరం వ్రాశారు.

కార్యాలయం దగ్ధం

(1వ పేజీ 1వ కాలం తరువాయి)

ఫ్రాన్సుల చర్యకు విరసనగా నినాదాలు చేసి వీధులలో ఊరేగింపు జరిపారు

కరాచీలో బాప్పువాయు ప్రయోగం

కరాచీలోని బ్రిటన్ హైకమీషనర్ కార్యాలయాన్ని చుట్టుముట్టిన ఎనిమిది వేలమంది ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును, లాఠీలను ప్రయోగించారు ఈదిశవాన్ని బాలగు వేలమంది పోలీసులు కాపలా ఉన్నారు. భవనంపై ప్రదర్శకులు రాళ్లు రువ్వారు. ఈ సంఘటనలో పన్నెండుమంది ప్రదర్శకులకు, ఆరుగురు పోలీసులకు గాయాలు తగిలాయి. అంతకుముందు బ్రిటిష్ జాతీయ జండాను వీరు తొలగించారు. అనంతరం విద్యార్థినులు ఒక ఊరేగింపు జరిపి, హైకమీషనరుకు తమ నిరసన తెలిపారు

ఢిల్లీ విద్యార్థుల ప్రదర్శనలు

ఢిల్లీలోని బ్రిటిష్ హైకమీషనర్ నివాసం ఎదుట ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని భారత, ఈజిప్టు, ఆఫ్రికా విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. "అంగ్లో ఫ్రెంచి సామ్రాజ్యవాదం నశించాలి" "ఈజిప్టును వదిలివాంపి", "ఈడెన్, మాలే నశించాలి" అని వీరు నినాదాలు చేశారు. అక్కడి వీరు ఫ్రెంచి రాయబార కార్యాలయానికి వెళ్లారు. విద్యార్థులు చేసిన తీర్మాన ప్రతిని తీసికొనడానికి అక్కడి అధికారులు నిరాకరించారు బ్రిటిష్ హైకమీషనరు ప్రతినిధి విద్యార్థుల తీర్మాన ప్రతిని తీసికొన్నారు. ఈజిప్టు భూభాగంనుండి బ్రిటన్ ఫ్రాన్సులు తక్షణమే వైదొలగి, సమితి తీర్మానాన్ని ఆచరణలో పెట్టవలసిన నైతికధర్మం బ్రిటన్ ఫ్రాన్సులపై ఉన్నదని వీరు తీర్మానంలో పేర్కొన్నారు.

ఇక్కడినుండి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు నివాసానికి చేరి, ఒక తీర్మాన ప్రతిని అందజేశారు. "నెహ్రూ వాపస్ జిందాబాద్", "బాండుంగ్ సూత్రాలను ఆచరణలో పెట్టండి" అని వీరు నినాదాలు చేశారు.

బ్రిటన్ ఫ్రెంచి నౌకలను నిషేధించాలి

ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సులు తీసికొన్న చర్యకు విరసనగా భారత రేవులన్నిటిలోనూ బ్రిటన్ ఫ్రాన్సు నౌకలను నిషేధించమని రేవు కార్మికులకు మూచిన్ రేవు ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ టి సి యన్. మీనన్ విజ్ఞప్తి చేశారు.

పెకింగ్‌లో ప్రదర్శనలు

ఈ రోజు ఉదయం పెకింగ్‌లో బ్రిటిష్ రాయబార కార్యాలయ భవనం ఆవరణ తిలపులు మూసివేసినందుకు విరసనగా కొన్నివందల మంది ఈ భవనంపై దాడిచేశారు. ప్రదర్శకులు భవనం చెలపల ఉంది, సుమ్మలను తొలగించి ఉంచాలని రాయబారితో చెప్పడానికి ఇరవైమంది ప్రతినిధులను పంపారు తలుపులు తీసి ఉంచడానికి అయన అంగీకరించారు. నిన్న ఒక చిన్న ద్వారం మాత్రం తెరచి ఉంచారు. బ్రిటిష్ వ్యతిరేక నినాదాలుచేస్తూ సుమారు లక్షమంది ప్రజలు ఆవరణలో చేరారు. బ్రిటిష్ రాయబారికి సుమారు మూడువందల విరసన పత్రాలు అందజేశారు. భవనం గోడలపై బ్రిటిష్ వ్యతిరేక నినాదాలు వ్రాశారు.

సింహళ పార్లమెంటును సమావేశపరచాలి

బ్రిటన్ ఫ్రాన్సులు తక్షణమే ఈజిప్టునుండి వైదొలగాలనీ, ఈ వివాదంలో ఈజిప్టును సింహళం పూర్తిగా సమర్థిస్తోందనీ ప్రతిపక్షం ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చించడానికి పార్లమెంటును తక్షణమే సమావేశపరచాలని సింహళ ప్రభుత్వ ప్రతిపక్ష వర్గం ప్రధానిని కోరింది. ఈ తీర్మానానికి ప్రజల సహకారం పొందడానికి వీరు ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు

బాగ్దాద్ రాజ్యాలతో పాక్ సంప్రదింపులు

బాగ్దాద్ ఒడంబడికలోని మిత్రదేశాలతోను, తక్కిన ముస్లిం దేశాలతోను సంప్రదింపులు జరుపుతున్నట్లు పాకిస్తాన్ ప్రధాని శ్రీ సురావర్దీ కరాచీలో తెలిపారు.

మిత్రదేశాలతో సంప్రదించి బ్రిటన్ చర్యపై పాకిస్తాన్ పరిణామ చర్యతీసుకోవాలని బ్రిటిష్ హైకమీషనరు కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరిపిన విద్యార్థులతో మాట్లాడుతూ శ్రీ సురావర్దీ ఇలా అన్నారు. "పెహరాకాలో ఉన్న పాక్ అధ్యక్షుడు శ్రీ మీర్జా, విదేశాంగ మంత్రి శ్రీ మూన్‌లతో సంభాషణలు జరుపుతూనే ఉన్నాం"

బాగ్దాద్ ఒడంబడికలోని ముస్లిం దేశాలైన పాకిస్తాన్, టర్కీ, ఇరాక్ ఇరాన్ లు వచ్చేవారంలో పెహరాకాలో సమావేశమై సూయెజ్ పరిస్థితి చర్చిస్తారని తెలుస్తోంది ఈజిప్టు చేయవలసిన సహాయంగురించి అరబ్ రాజ్యాల అభిప్రాయాలను పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి తెలిసికొంటున్నారని తెలుస్తోంది కాని అరబ్ రాజ్యాల నుండి నిస్పష్టమైన సూచన ఏమీ రాలేదని తెలుస్తోంది లండన్, పారిస్, వాషింగటన్‌లలోని రాయబారులతోను, సమితి శాశ్వత ప్రతినిధి సు పాకిస్తాన్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతోంది

ఈజిప్టు తమపక్షం ఒక వైద్యదళాన్ని పంపనున్నట్లు అవామీలీగ్ కార్యదర్శి శ్రీ ఉస్మాని తెలిపారు పాలస్తీనా ప్రజల దౌర్జన్యంపై ఆసియా, ఆఫ్రికా దేశాలు సంయుక్తంగా తీవ్రస్థాయిలో తీసికోవాలని పాకిస్తాన్ ప్రతిక 'డాన్' వ్రాసింది.

టెహరాన్‌కు సురావర్దీ ప్రయాణం

బాగ్దాద్ రాజ్యాల సమావేశంలో పాల్గొనే నిమిత్తం పాకిస్తాన్ ప్రధాని శ్రీ సురావర్దీ ఈనెల ఆరవతేదీన టెహరాన్‌కు బయలుదేరతారని అనుకుంటున్నారు ఈ సమావేశం ఏడవతేదీన ప్రారంభం కావచ్చు అవాటికి టర్కీ, ప్రధానిగూడా టెహరాన్ చేరుకొంటారు

బ్రిటిష్ హైకమీషనరుకు కలుగు పంపి సమితి తీర్మానాన్ని బ్రిటన్ ధిక్కరించినందుకు శ్రీ సురావర్దీ నిరసన పత్రాన్ని అందజేశారు ఈజిప్టుపై బ్రిటన్ దాడి చేయడం ముస్లిం ప్రపంచంపైనే దాడిచేసినట్లు పాకిస్తాన్ భావిస్తోందని శ్రీ సురావర్దీ తెలిపారు.

తక్షణమే యుద్ధాన్ని విరమించడానికి తిగివలసిన్ తీసికోవాలని సూచిస్తూ ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రధానులకు శ్రీ సురావర్దీ లేఖలు వ్రాసినట్లు తెలుస్తోంది.

బందిపోటే దక్షకుడు!

ఇజ్రాయిల్, అరబ్ రాజ్యాలమధ్య శాంతి నెలకొల్పేందుకు అంతర్జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటన్ చేసిన సూచనలో ఏ మాత్రం అర్థం లేదనీ, దురాక్రమణకు పూనుకొన్న ఇజ్రాయిల్ పై సైన్యాన్ని పంపే బదులు బ్రిటన్ ఫ్రాన్సులు ఇజ్రాయిల్‌తో కలిశాయనీ, కాని తిరిగి బందిపోటే రక్షకభటుడు కావాలని ప్రయత్నం జరుగుతోందనీ ఢిల్లీలో జరిగే సమితి విద్యాసాంస్కృతిక సమావేశానికి ఈజిప్టు ప్రతినిధిగా వచ్చిన శ్రీ సుహమ్మద్ వాద్ అన్నారు. కొలంబో రాజ్యాల సమావేశం జరపాలని ఇండోనీషియా చేసిన సూచనకు శ్రీ నెహ్రూ ఆమోదించినందుకు ఈయన హర్షం తెలిపారు.

బాగ్దాద్ ఒప్పందంనుంచి బ్రిటన్‌ను తొలగించాలి

మధ్యప్రాచ్య రక్షణకు చేసికొన్న బాగ్దాద్ ఒడంబడికనుండి బ్రిటన్‌ను తొలగించాలని 80 మంది ఇరాక్ పార్లమెంటు సభ్యులు హెచ్చరిక చేశారని బీబీసీ రేడియో ప్రకటించింది. పారిశిని ఇరాక్ రాజుకు, ప్రభుత్వానికీ, పెహరాకాలో సమావేశమయ్యే ఇరాన్, టర్కీ, పాకిస్తాన్ ప్రతినిధులకు తంతివార్తలు పంపారు. ఈజిప్టును సమర్థిస్తూ బాగ్దాద్‌లో పలుతోట్ల ప్రదర్శనలు జరిపారు.

దురాక్రమణకారుటమి అని మరోసారి తెలింది

బాగ్దాద్ ఒడంబడికను రూపొందించిన వారిలో భాగస్వామి అయిన బ్రిటను ఈజిప్టుపై దురాక్రమణకు పూనుకొనడంతో ఈ ఒడంబడిక దురాక్రమణదారుల కూటమి అని మరోసారి ఋజువైందని పోలియట్ అధ్యక్షుడు శ్రీ వారోషిలోవ్ సిరియా అధ్యక్షుడు శ్రీ కాజ్లీతో తెలిపారు. ఈ ఒడంబడిక అరబ్ ప్రజల వికసనత్వాన్ని సమాధి చేసిందనీ, స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొనడానికీ, కలవ తిత్వవాదులను ఎదుర్కొనడానికీ సిరియాకు అవసరమైన సహాయాన్ని రష్యా చేస్తుందనీకూడా ఆయన అన్నారు మాస్కోనుండి సిరియా అధ్యక్షుడు తిరిగి వెళ్ళిపోయే సమయంలో పిడ్కోలు ఇస్తూ శ్రీ వారోషిలోవ్ పైవిధంగా తెలిపారు.

బ్రిటన్‌కు చైనా హెచ్చరిక

ఈజిప్టుపై దురాక్రమణకే బ్రిటన్ ఫ్రాన్సులు అంటిపెట్టుకొని ఉంటే, ఈ దేశాలు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని బ్రిటన్‌కు చైనా హెచ్చరిక చేసింది. బ్రిటన్ రాయబారి శ్రీ ఓసిలీకు చైనా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ చాంగ్ హాన్ పు అందజేసిన విరసన పత్రంలో యిలా పేర్కొన్నారు "మానవజాతి చరిత్రలో ఇంతవరకూ ఇలాంటి దౌర్జన్యానికి సిగ్గుపడిన ఎవ్వరూ మాసుకోలేదు ఈజిప్టుపై చేసే దాడులన్నింటినీ బ్రిటన్ ఫ్రాన్సులు తక్షణమే విరమించుకోవాలి. ఈ దేశాల పనోయంతో చేస్తున్న పోరాటాన్ని కూడా ఇజ్రాయిల్ విరమించాలి ఈ రీతిని దాడిచేయడం సమితి ప్రణాళికకు, ఆసియా, ఆఫ్రికా ప్రజల అభిమతానికి విరుద్ధం. ప్రపంచశాంతికి ఇది విఘాతమైన చర్య"

శాంతంగా ఉండమని మలయాప్రధాని ప్రకటన

మధ్యప్రాచ్య సమస్యపై మలయా ప్రజలు శాంతంగా ఉండాలని ప్రధాని అబ్దుల్ రహమాన్ తెలిపారు. ప్రస్తుతం మలయా చాలా చిక్కు స్థితిలో ఉన్నదనీ, ముస్లింగళేం కావడంవల్ల ఈజిప్టును సమర్థిస్తే, మలయాప్రజలు కృతఘ్నులని బ్రిటను నిందిస్తుందనీ, బ్రిటనును సమర్థిస్తే తక్కిన ముస్లిం రాజ్యాలు నిందిస్తాయనీ ఆయన అన్నారు.

బ్రిటను ఫ్రాన్సుల చర్యను గర్హిస్తూ చేసిన ప్రభుత్వ ప్రకటనను జకార్తాలో సమావేశమైన ప్రజా ప్రతినిధుల సభ ఆమోదించింది.

అంతర్జాతీయ శాంతి, స్వాతంత్ర్య మహిళాసంఘం డిల్లీ శాఖ ఈరోజు అత్యవసరసమావేశం జరిపి సమితి తీర్మానాన్ని కాదని దురాక్రమణకు పూనుకున్న బ్రిటను ఫ్రాన్సుల చర్యకు ఆశ్చర్యం వెలిబుచ్చారు శాంతి స్థాపనకు బ్రిటను ఫ్రాన్సులలోని మహిళలు కృషి చేయాలని వీరు విజ్ఞప్తిచేశారు

నాసర్‌కు నెహ్రూ లేఖ

కొలంబో, నవంబరు 8 ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు భారత ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖను భారతి రాయబారి శ్రీ రాజ్ వాజ్ అందజేశారు ఈయన శ్రీ నాసర్‌తో 75 నిమిషాల పాటు సంప్రదింపులు జరిపారు ఈ లేఖలోని విషయాలు తెలియలేదు కాని ఈజిప్టుపట్ల శ్రీ నెహ్రూ సానుభూతిని తెలిపారని అనుకుంటున్నారు ఈజిప్టు అధ్యక్షునితో మాట్లాడిన అనంతరం ప్రస్తుత సమస్యపై తాము దర్శించినట్లు శ్రీ రాజ్ వాజ్ తెలిపారు అనంతరం ఈజిప్టు ప్రతికా ప్రతినిధులవైపు తిరిగి, "మంచే జరుగుతుందనుకుంటాం మేం మీ పక్షాన ఉన్నాం" అన్నారు

నెహ్రూకు తెలియదు

ఇజ్రాయిల్ మాజీప్రధాని ప్రకటన

బొంబాయి, నవంబరు 2: ఈజిప్టు ఇజ్రాయిల్ తగవు విషయంలో శ్రీ నెహ్రూకు ప్రాథమిక విషయాలైనా తెలియకపోయిఉండాలి, లేదా వాటిని తెక్కలోనికి తీసుకొనకపోయిఉండాలి అని ఇజ్రాయిల్ మాజీప్రధాని శ్రీ బెన్ గురియన్ అన్నారు.

ఆసియా పోలీసు మహాసభలో పాల్గొనడానికి ఈయన ఇక్కడికు వచ్చారు ఈజిప్టుపై ఇజ్రాయిల్ దండయాత్ర తోలేసు గొర్రెపిల్ల పామెత్తగా ఉందని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇలా అన్నారు "ఆ విలు వివాదకారణాలేమిటో శ్రీ నెహ్రూకు తెలియవు. లేదా ఆయన వాటిని తెక్కలోనికి తీసుకొనకపోయి ఉండారి. ఇజ్రాయిల్ దురాక్రమణకు పూనుకొందిఅన్న శ్రీ నెహ్రూకు నిస్పక్షపాత దృష్టితో చేసిందే దూరమే శ్రీ నెహ్రూకు ప్రాథమికవిషయాలపై తప్పుగా సలహాలను ఇచ్చారు. ఇజ్రాయిల్ ఈజిప్టు వివాద కారణాలను తప్పుగా చెప్పారు. ఇది ఎంతైనా విచారించదలచిన విషయం ఈవిషయంలో శ్రీ నెహ్రూకు అర్థం కాని మాటలతో మనస్కరించారు.

"ఈజిప్టు చేసిన మొదటితప్పు ఏమంటే సూయెజ్ కాలువ మీద పెత్తనం వచ్చాక ఇజ్రాయిల్ నౌకలను ఈజిప్టుప్రయాణం చేయడానికి అంగీకరించకపోవడం. జాతీయం చేయడం అన్నది ఈజిప్టు హక్కు. విషయమన్నదేకాకూ కాలువలో ప్రయాణం చేసే వీలుండాలి. ఇప్పటికీ ఈజిప్టులో చాలా ప్రాంతాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించింది. ఈ ప్రాంతాన్ని వదిలిపెట్టి పోతే అల్లకల్లోలం బయలు దేరుతుంది ఇది ఇజ్రాయిల్ భద్రతకు ప్రమాదం కావడమే కాకుండా ఆ ప్రాంతాన్ని వదిలి పోవడంలో ఇజ్రాయిల్ ద్వంద్వవైఖరితింగా ప్రవర్తించ లేదు. సమితి తీర్మానాన్ని ఇజ్రాయిల్ ఆమోదించడం చాలా కష్టం"

పాశ్చాత్యుల విఫల ప్రయత్నం

(1వ పేజీ 8వ కాలం తరువాయి

జోర్డాన్ ప్రవేశించిన ఇరాక్ సైన్యం, జోర్డాన్ సైన్యాధిపత్యానికి లోబడి వ్యవహరిస్తాయి.

పాశ్చాత్యులకుపెట్రోల్ అందకుండా చర్యలు

బాగ్దాద్, నవంబరు 4: ఇరాక్ సిరియాల మధ్య గొట్టాల ద్వారా పెట్రోల్ ప్రవహింపచేసే పాపాలు విచ్ఛిన్నమైనాయని వార్తలు వచ్చినందువల్ల, అరబ్ రాజ్యాలన్నిటా గొట్టాలలో పెట్రోల్ రవాణా నిలిపివేసినట్లు ఇరాక్ పెట్రోలియం కంపెనీ ప్రకటించింది.

కొన్ని పంపింగ్ కర్మాగారాలబద్ద పెద్దయెత్తున మంటలు చేస్తున్నట్లు కొందరు వైమానికులు చెప్పారట.

కాని సిరియాలో టెలిఫోన్ కార్యాలయాలు పూర్తిగా స్తంభించిపోయినందువల్ల అసలు సమాచారం తెలియడం లేదు

లెబనాన్ ప్రభుత్వం త్రిపోలీ వద్దకల పెట్రోల్ నిలవలన్నిటినీ స్వాధీనపరుచుకుంది.

సౌదీ అరేబియా నుంచి ముఖ్యధరాతీరానికి నిర్మించిన తమ పెట్రోల్ గొట్టాలు పేలగొట్టేశారని అరేబియన్ అమెరికన్ ఆయిల్ కంపెనీ ప్రకటించింది

పెట్రోల్ గొట్టాలపై కాని పంపింగ్ కర్మాగారాలపై కాని దాడి చెయ్యకూడదని నిషేధిస్తూ, సిరియా ప్రభుత్వం బహిరంగ ప్రకటించింది.

లెబనాన్, సిరియా, ఇరాక్‌లలో అరబ్ కార్మికులు పెట్రోల్ గొట్టాలను ధ్వంసం చేశారని, పశ్చాత్యాధిపతులలోని ఈజిప్టు ప్రతినిధి వర్గానికి చెందిన ఒకరు తెలుపుతూ, పాశ్చాత్యులకు పెట్రోల్ అందకుండా సౌదీఅరేబియా కూడా చర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు.

జోర్డాన్‌లో సిరియా ఇరాక్ సైన్యాల ప్రవేశార్హతపై ఇజ్రేల్ ప్రభుత్వాధికారి వ్యాఖ్యానిస్తూ, ముందుగా ఇజ్రేల్ దురాక్రమణ జరపదనీ, అరబ్ రాజ్యాలు దాడి చేస్తే ప్రతీకారము చెయ్యగల శాహరు తమ కున్నదనీ అన్నారు

రవాణా మార్గాలపై విమాన దాడులు

పారిస్, నవంబరు 4: ఈజిప్టు విమాన శాఖయంలో విమానబలం బాగా పెరిగి పెందువల్ల నిన్న టినుంచి బ్రిటిషు ఫ్రెంచి విమానబలాలు ఈజిప్షియన్ సైనిక స్థావరాలు, రవాణా కేంద్రాలపై బాగా దిగువకు వచ్చి బాంబులు ప్రయోగించడం ఆరంభించాయి

నిన్న బ్రిటిష్ ఫ్రెంచి విమానాలతో పాటు ఇజ్రేల్ విమానాలు కూడా ఈజిప్టుపై దాడిచేశాయనీ, ఈజిప్షియన్ ఫిరంగులు నిన్న అయిదు బ్రిటిష్ ఫ్రెంచి విమానాలను పడగొట్టాయనీ ఈజిప్షియన్ అధికారులు తెలుపుతున్నారు

దీనితో ఇప్పటికి మొత్తం 19 పాశ్చాత్య విమానాలను ధ్వంసం చేశారట.

ఇవిగాక శిశాయ్ ద్వీపకల్పంలో యుద్ధంలో పడగొటినవి నిన్న పడగొట్టినవి మొత్తం 88 ఇజ్రేల్ విమానాలు న్నాయట.

అంటే మొత్తం 52 'శత్రువిమానాలను' పడగొటేశట్లు ఈజిప్టు కార్యాలయం చెప్పతోంది

కాని ఒక్కటే ఒక్క బ్రిటిష్ విమానం కూలిపోయిందని బ్రిటిష్ అధికారులు చెపుతున్నారు.

ఈజిప్షియన్ సైనిక కేంద్రాలు, టాంకులు, లారీలు, బారకాసులు, ఫిరంగిస్థావాలపై బాంబులు ప్రయోగించారని బ్రిటిష్ అధికారులు ప్రకటించారు.

ముందుగా రవాణా కేంద్రాలను ధ్వంసంచేసి, ఆపైన సైన్యాన్ని దింపడానికి ప్రయత్నిస్తారట

జనసంకీర్ణమైన ప్రాంతాలపై బ్రిటిష్ ఫ్రెంచి విమానాలు బాంబులు ప్రయోగిస్తున్నాయని, కంటికి కానిని నిగ్రహించాలని ఈజిప్టులో ఉన్న విశ్వరాజ్య సమితి ఉద్యోగులు సమితికి విజ్ఞప్తి చేశారు.

సమితి కార్యదర్శి శ

పదవి శ్రీ నెహ్రూతో సమితి వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ లూథర్ ఇవాన్స్

స్పెయిన్ ఇటీవల భారతదేశంలో ఒక రాయబారిని నియమించింది. నెహ్రూతో మార్క్విస్ రాయబారి

అమెరికా సుప్రీంకోర్టు గ్రంథాలయానికి భారతప్రభుత్వం తిరపున జయబారి శ్రీ జి. యల్. మెహతా, మహాత్మాగాంధి జీవిత చరిత్రను బహూకరించారు.



కోవగి అభివృద్ధి కేంద్రంలో బాలానంద సభ్యులు ప్రదర్శించిన 'పడవ పాట'.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగార నిర్మాణానికి, భారతప్రభుత్వంతో, లండన్‌లో నెలకొన్న ఇండియన్ స్టీల్ వర్క్స్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రతినిధులు అక్టోబరు 31వ తేదీన ఒడంబడిక పరస్పరపరచారు. కూర్చున్న వారు: ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్, ఇనుము ఉక్కుశాఖ కార్యదర్శి శ్రీ యస్. భూతలింగం, లండన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఆర్. జె. బారిట్.

అలూరు అభివృద్ధి కేంద్రం బాలానంద సంఘసభ్యుల భారతకూర నృత్యం.

ట్రాంబే (బొంబాయి)నద్ధ నెలకొల్పిన అణుశక్తి ఉత్పాదక కేంద్రం ఎలా పనిచేస్తుందో, ఒక నమూనా సహాయంతో, ఎథియోపియా రాజు శ్రీ హెయిలీ సెలాసీకి ఒక శాస్త్రజ్ఞుడు వివరిస్తున్నాడు.

విసుకొండలో ఇటీవల నిర్వహించిన శిక్షణ శిబిరంలో విద్యార్థులు చాలా ఉత్సాహంతో రోడ్డు వేశారు

మర్చి-మెట్రో (రేడియో సంస్థలు) భారత సంగీతపు పోటీలు ఏర్పాటుచేసినప్పుడు బొంబాయిలో, శ్రీ యస్. కె. పాటిల్ ప్రసంగించారు. వేదికపైన ఉన్నవారు మర్చి రేడియో సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ డి. డి. ఖుసరూపాల్, శ్రీ ఇ. ఆల్వా. శ్రీ మదన్ మోహన్. ఈ పోటీల నిర్వహణద్వారా సినిమాలలోనూ రేడియోలలోనూ బాగా పాడగలిగేవారిని కనిపెట్టాలని వీరి ఆశయం.

స్థలం మంజూరుపై పురపాలకుల తగాదా

ఒంగోలులో పూర్వ తీర్మానం రద్దు! నిరసన

ఒంగోలు, నవంబరు 1 నిన్న జరిగిన పురపాలక సంఘ సాధారణ సమావేశంలో రైలుస్టేషను సమీపంలో 6 వ వార్డులో ఉన్న స్థలం మంజూరు విషయమై అధ్యక్షునికీ, కొంత సభ్యులకీ పెద్ద తగాదా జరిగింది. తుదకు ఇదివరకటి పురపాలక సంఘం ఈ స్థలం విషయమై చేసిన తీర్మానాన్ని రద్దు చేశారు. అందుకు నిరసనగా ఒక సభ్యుడు సమావేశం నుంచి వెళ్ళిపోయినాడు.

సమావేశానికి శ్రీ కృష్ణంగారపు సీతారామయ్య జాగయుడు అధ్యక్షత వహించారు. గుంటూరుజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సూదనప్రకారం పట్టణంలో బళ్ళ బట్టాన్ని అమలు జరిపేందుకు పోలీసు రు 1980 ఖర్చుకు అనుమతించారు.

అటుతరువాతి 6 వ వార్డులో రైలు స్టేషను సమీపంలోని 467 వ నంబరు స్థలం మంజూరుకు సంబంధించిన తీర్మానం పరిశీలనకు వచ్చింది.

ఇదివరకటి పురపాలకసంఘం ఈ స్థలాన్ని ఒకరికి ఇస్తూ తీర్మానించింది. ఆ తీర్మానం అట్లా ఎందుకు చేయవలసి వచ్చినదీ వివరంగా పరిశీలించకుండా ఇప్పుడు రద్దు చేయడం బాగాలేదనీ కనుక ఈ వ్యవహారాన్ని వాయిదా వేయవలసినదిగా డాక్టరు రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ స్థలానికి చేరువలోని చిన్నరోడ్ పురపాలక సంఘం ఆజమాయిషీలో లేదని కూడా వివరించారు.

అందుకు అధ్యక్షుడు ఇట్లా సమాధానం చెప్పారు

"ఇదివరకటి పురపాలక సంఘం తీర్మానం చేసిన్నా, స్వాధీనం చేయనంతవరకూ సదరు పురపాలక సంఘానికే కాని ఇతరులదికాదు. రోడ్ వేయడానికి అసలు ఇప్పుడు పురపాలక సంఘానికి కావాలి కనుక ఎవరికీ దాన్ని ఇవ్వడానికి వీలులేదు. ఆక్రమణదారును తొలగించడం అవసరం"

అంతటితో సుదీర్ఘ చర్చ జరిగింది. రైలుస్టేషను సమీపంలోని ఆక్రమణల తొలగింపు వ్యవహారంలో అధ్యక్షుడు గజిబిజిగా వ్యవహరిస్తున్నారని డాక్టరు రామకృష్ణ ఆక్షేపించారు

అంతట అధ్యక్షునికి కోపం వచ్చి "మూర్ఖోపన్యాసం"గా డాక్టరు రామకృష్ణను అభివర్ణించారు. ఈ అంశంపై మాట్లాడే అధికారం తనకు ఉన్నదంటూ రామకృష్ణ ప్రసంగాన్ని కొనసాగించారు. దానిమీదట ఈ మూర్ఖోపన్యాసం చేసే డాక్టరు రామకృష్ణను సమావేశం నుంచి బయటికి పంపివేయవలసి అధ్యక్షుడు అన్నారు ఇక ఈ వ్యవహారాన్ని ఇంతటితో ముగించాలన్నారు.

చర్చనుమాత్రమే ముగించవలసి వచ్చునని, వోటు తీసుకోకుండా ఏ అంశాన్నీ ముగించే అధికారం అధ్యక్షునికి లేదనీ డాక్టరు రామకృష్ణ అన్నారు

చర్చ అయిపోయిందని అధ్యక్షుడు ప్రకటించగా డాక్టరు రామకృష్ణ కూర్చున్నారు ఈ ప్రతిపాదనపై వోటు తీసుకోవలసిందిగా పట్టుపట్టారు.

అధ్యక్షుడు తీర్మానాన్ని ప్రతిపాదించారు సభ్యి అమోదించింది అందుకు అనుమతిని తెలియచేసి, అధ్యక్షుని ప్రకటనపట్ల ఆక్షేపణగా డాక్టరు రామకృష్ణ సభనుంచి వెళ్ళిపోయినారు.

పురపాలక ఉన్నతిపాఠశాల పేరు సంఘాలు రెండింటికీ ఇద్దరికీ సభ్యులను ఎన్నుకున్నారు

ప్రస్తుతంఉన్న 94 మూలాల వీధి దీపాలకు బదులు నిర్ణీత దీపాలను మంజూరుచేశారు.

శ్రీ శ్రీపతి వెంకయ్య విజ్ఞప్తి ప్రకారం పురపాలక సంఘం పరహద్దులు మారుతూ తిప్పటానికి రోడ్డుకుమరమ్మతు జరిపించి తెరువయిందని పలువురిగా జిల్లా బోర్డుకు తీర్మానించారు.

ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం పిల్లల ఉద్యానవనాలను వేయించేందుకు పట్టణంలో కొన్ని స్థలాలను ప్రత్యేకించారు.

పారిశుద్ధ్య శాఖ యందు స్త్రీలకూ, ఉద్యోగులకూ 1956 57 లో దుస్తులు సప్లయి చేసేందుకు రూ 4200 మంజూరుచేశారు.

జిల్లా గ్రంథాలయ సంఘానికి పురపాలక సంఘం ప్రతినిధిగా శ్రీ శ్రీపతి వెంకయ్య ఎన్నికైనారు. రోడ్ నిర్మాణం పనుల టెండర్లను పరిశోధించారు. శాశ్వతి థియేటర్ నిర్మించే పరహద్దూర్వపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రసూతి శిక్షణం నేర్పు కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించారు.

పశ్చిమ బెంగాలు గవర్నరు

పద్మజానాయుడు పదవీ స్వీకారం

కలకత్తా, నవంబరు 1: పశ్చిమ బెంగాలు గవర్నరుగా శ్రీమతి పద్మజానాయుడు యీ ఉదయం ప్రమాణం స్వీకరించింది.

రాజభవనంలో, సింహాసనం గదిలో జరిగిన యీ ఉత్సవానికి ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, కేంద్ర మంత్రి మేహర్ చంద్ ఖన్నా, పార్టీ నాయకులు, బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనరు, నగరంలో, విదేశీ ప్రతినిధులు హైకోర్టు న్యాయమూర్తులు ఉన్నత అధికారులు, పురప్రముఖులు హాజరయినారు

హైకోర్టు కార్యాలయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాయ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆంధ్ర పరిశోధన ఫలితాలు

వాల్తేరు, నవంబరు 1: జంతుశాస్త్రంలో ఎం. ఎస్ సి. డిగ్రీకోసం దిగువ విద్యార్థులు సమర్పించిన పరిశోధనా వ్యాసాలు పరిశీలించిన అనంతరం పరీక్షాధికారులు చేసిన నివేదికలు రిజిస్ట్రార్ ఇలా తెల్పారు.

1 శ్రీ సి. వి. సుబ్బారావు, విషయం: "పాంక్టన్ స్టడీస్" (ప్రథమ శ్రేణి)

2 శ్రీ ఎం సుబ్రహ్మణ్యం; విషయం. "స్టడీస్ ఆన్ది జయాలజీ ఆఫ్ పంక్రటోపియా" (ద్వితీయ శ్రేణి)

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S. Radha Krishna at the Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St. Madras 1 Editor S. Sambhu Prasad

నీటి వాడకపు రుసుం హెచ్చింపు

కర్నూలు పురపాలక సంఘం నిర్ణయం

కర్నూలు, అక్టోబరు 31: పురపాలక సంఘం నిన్న శ్రీకాకుళ చివరితిమ్మయ్య శెట్టి అధ్యక్షతన సమావేశమై నీటివాడకం తెలిపే మీటరు గల ఇళ్ళ యజమానులనుంచి నీటి వాడకపు రుసుము ఎక్కువ చేయాలని నిశ్చయించింది

ఇంటి అవసరాలకయితే వేయి గ్యాలన్లకు 1-4-0 నుంచి రు 1 14 0 వరకు హెచ్చించాలని, ఇతర అవసరాలకయితే వేయి గ్యాలన్లకు రు 8 నుంచి రు 4 వరకు హెచ్చించాలని కావిటరీ ఇంజనీరు యిచ్చిన సలహాను ఆమోదించారు.

అన్ని ఇళ్ళకు మీటరు పద్ధతి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చేసిన సూచనను ఆమోదించలేదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలు

హైదరాబాదు, నవంబరు 3 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఉదయం 10-30 నుంచి సాయంకాలం 5 గం వరకూ పని చేస్తాయి మధ్యాహ్నం 1 గం నుంచి 1-30 వరకూ విశ్రాంతి కాలంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఇకే విధంగా పని చెయ్యాలని ప్రభుత్వం ఆదేశించింది.

భారత ఒలింపిక్ జట్టు

సకల శుభములు బడయుగాక

తాజా స్టీల్

BN 1159